TITLE CODE: APTEL16281

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ

సంపుటి : 01 | సంచిక : 143 | ఎడిటర్ : ఎం. రమేష్ | మంగళవారం, ఏప్రిల్ 23, 2024 | పేజీలు : 08 | వెల రూ. 5.00/-



## పెరిగేది కొండంత... దిగేది గోరంత

● స్వల్పంగా దిగివచ్చిన పిసిడి ధరలు

హైదరాబాద్,మార్చి 31 (పీపుల్స్ మోటివేషన్):

బంగారం కొనుగోలుదారులకు గుడ్ న్యూస్.. ధరలు భారీగా పెరుగుతున్న క్రమంలో స్వల్పంగా దిగి వచ్చాయి. గత కొన్ని రోజులుగా రాకెట్ వేగంతో పరుగులు పెడుతున్న పసిడి ధరలకు బ్రేక్ పడింది. దీంతో పసిడి ప్రియులకు కాస్త ఊరట లభించింది. సామాన్య జనాలకు అందకుండా కొండెక్కి కూర్చుకున్న ధరలు దిగి వచ్చాయి. ఏప్రిల్ 22వ తేదీ సోమవారం బంగారం, వెండి ధరలు భారీగా తగ్గాయి. 22 క్యారెట్ల తులం బంగారంపై రూ.500 తగ్గగా, 22 క్యారెట్ల తులం బంగారంపై రూ.550 తగ్గింది. ఇక కిలో వెండిపై రూ.1000 తగ్గింది. తాజా తగ్గుదలతో తెలుగు రాష్ట్రాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం..హైదరాబాద్ నగరంలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.67,550 ఉండగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.73,690గా ఉంది. విజయవాడలోనూ ఇవే ధరలు ఉన్నాయి. దేశరాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.67,790 ఉండగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.73,840గా ఉంది. దేశ ఆర్థిక రాజధాని ముంబై, బెంగళూరు, కోల్ కతాలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.67,790 ఉండగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.73,840గా ఉంది. చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.68,450 ఉండగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.74,670గా ఉంది. ఇక, తెలుగు రాష్ట్రాల్లో కిలో వెండి ధర రూ.89,000గా ఉంది. ఇక, ఢిల్లీ, ముంబైలో కిలో వెండి ధర రూ.85,500 ఉండగా.. బెంగళూరులో రూ.86,000, చెన్నైలో రూ.89,000గా ఉంది.

## తెలంగాణలో మరో పదిరోజుల్లో ఫలితాలు

● ఇసి అనుమతితో అధికారుల కసరత్తు

హైదరాబాద్,ఏప్రిల్22(పీపుల్స్ మోటివేషన్) :

తెలంగాణలో పదోతరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాలు మరో 10 రోజుల్లో వెలువడే అవకాశం ఉంది. ఎన్నికల సంఘం నుంచి అనుమతి రావడంతో ఫలితాల వెల్లడికి అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. టెన్త్ జవాబపత్రాల మూల్యాంకన పక్రియ ఏప్రిల్ 20తో ముగిసింది. ఫలితాలను డీకోడింగ్ చేయడానికి మరో వారంరోజులకు పైగా సమయం పట్టే అవకాశం ఉంది. దీంతో 10 రోజుల్లో ఈ పక్రియ అంతా పూర్తిచేసి ఏప్రిల్ 30న ఫలితాలను వెల్లడించాలని అధికారులు భావిస్తున్నారు. ఒకవేళ ఏప్రిల్ 30న కుదరని పక్షంలో మే 1న పదోతరగతి ఫలితాలను వెల్లడించే అవకాశం ఉంది. ఎన్నికల కోడ్ దృష్ట్యా మంత్రులుకాకుండా విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం వీటిని విడుదల చేయనున్నారు. ఈ ఏడాది మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు పదోతరగతి పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షకు రాష్ట్రవ్యాప్తంగా 5,08,385 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇందులో 2,57,952 మంది బాలురు కాగా.. 2,50,433 మంది బాలికలు ఉన్నారు. ఏప్రిల్ 3 నుంచి పదోతరగతి జవాబపత్రాల స్పాట్ వాల్యుయేషన్ పక్రియ మొదలైంది.

# ఏపీ టెన్త్ ఫలితాలు విడుదల

- ఫలితాల్లో 86.69 శాతం ఉత్తీర్ణత నమోదు
- బాలికలు 89.17 శాతం ఉత్తీర్ణతతో బాలికల పైచేయి
- 96.37 శాతంతో పార్వతీపురం మన్యం జిల్లా ప్రథమస్తానం
- 62.47 శాతంతో చివరి స్థానంలో నిలిచిన కర్నూలు




7




పదోతరగతి పరీక్షల ఫలితాలు విడుదలయ్యాయి. సోమవారం ఉదయం 11 గంటలకు విజయవాడలో ఎపి విద్యాశాఖ కమిషనర్ సురేష్ కుమార్ విడుదల చేశారు. ఫలితాలను వెబ్ సైట్‌లో చూడొచ్చు. ఏపీ పదో తరగతి ఫలితాల్లో 86.69 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఫలితాల్లో బాలికలు పైచేయి సాధించారు. ఈ సందర్భంగా ఉత్తీర్ణత వివరాలను విద్యా కమిషనర్ సురేష్ కుమార్ వివరించారు.

- విజయవాడ,ఏప్రిల్22(పీపుల్స్ మోటివేషన్):

## పిఠాపురంలో జనసేనాని నామినేషన్

పిఠాపురం, మార్చి 31 (పీపుల్స్ మోటివేషన్):

రాష్ట్రంలో నామినేషన్ల పర్వం కొనసాగుతోంది. ఇప్పటికే పలు పార్టీల అభ్యర్థులు రాష్ట్ర వ్యాప్తంగా నామినేషన్లు దాఖలు చేశారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నేడు పిఠాపురంలో నామినేషన్ వేయనున్నారు. రేపు ఉదయం 10 గంటలకు చేబ్రోలు నుంచి గొల్లప్రోలు మీదుగా పిఠాపురం పాదగయ వరకు వేల మందితో ర్యాలీగా తరలివెళ్తారు. శ్రీపాద వల్లభుడు దర్శనం అనంతరం నామినేషన్ వేస్తారు. అదే రోజు సాయంత్రం ఉప్పాడ కొత్తపల్లి లో నిర్వహించే భారీ బహిరంగ సభలో ప్రసంగిస్తారు. పవన్ నామినేషన్ కారణంగా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే పార్టీ నాయకులు ర్యాలీకి సంబంధించి పూర్తి ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు. ఇదిలా ఉంటే.. కూటమి అభ్యర్థులు పోటీ చేసే ప్రాంతాల్లో టీడీపీ, జనసేన పార్టీల అధినేతలు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు ఉమ్మడి ప్రచారాలు నిర్వహిస్తున్నారు. గెలుపే లక్ష్యంగా నియోజకవర్గాల వారిగా ప్రచారాల్లో దూసుకుపోతున్నారు. అధికార పార్టీపై నిప్పులు చెరుగుతు ముందుకు వెళ్తున్నారు. ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండటంతో అధికార పార్టీపై తీవ్ర విమర్శలు గుప్పిస్తూ.. తమను అధికారంలోకి తీసుకురావాలని కోరుతున్నారు. మరోసారి జగన్ కు అవకాశమిస్తే.. రాష్ట్రాన్నే అమ్మేస్తాడని విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు.



## వాలంటీర్ల రాజీనామాలపై హైకోర్టులో పిటిషన్

అమరావతి,ఏప్రిల్22(పీపుల్స్ మోటివేషన్) : ఆంధ్రప్రదేశ్‌లో సార్వత్రిక ఎన్నికల సమయంలో విలేజ్/వార్డు సచివాలయ వాలంటీర్ల వ్యవహారం కాకరేపుతోంది.. అయితే, మూకుమ్మడిగా వాలంటీర్లు రాజీనామా చేయడం చర్చగా మారింది.. దీనిపై హైకోర్టులో పిటిషన్ దాఖలైంది.. ఏపీలో వాలంటీర్ల రాజీనామాలపై ఏపీ హైకోర్టులో బోడే రామచంద్ర యాదవ్ పిటిషన్ దాఖలు చేశారు.. బీసీవై పార్టీ అధ్యక్షుడిగా ఉన్న బోడే రామచంద్ర యాదవ్.. వాలంటీర్ల రాజీనామాలు ఆమోదిస్తే వీరంతా ఎన్నికల్లో ఓటర్లను ప్రభావితం చేస్తారని, ఎన్నికల సంఘం ఇచ్చిన ఆదేశాలు పక్కదారి పడతాయని తన పిటిషన్ ద్వారా హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు.. అంతేకాదు.. వాలంటీర్ల రాజీనామాలు ఆమోదించకుండా ఆదేశాలు ఇవ్వాలని కోరారు.. ఇక, ఎన్నికల విధులకు వాలంటీర్లు దూరంగా ఉండాలని ఇప్పటికే ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసినట్టు పేర్కొన్న పిటిషనర్.. ఈ ఆదేశాల నేపథ్యంలో 44 వేల మంది వాలంటీర్లు రాజీనామా చేసినట్టు తన పిటిషన్ ద్వారా హైకోర్టుకి సమాచారం చేరవేశారు.. దీనిపై రేపు విచారణ చేపట్టనున్నట్టు హైకోర్టు పేర్కొంది.

# చెల్లెలికి వాటా ఇవ్వాలి.. అప్పు ఇవ్వడం ఏంటి

వైఎస్ షర్మిల ఘాటు వ్యాఖ్యలు

కర్నూల్, ఏప్రిల్22(పీపుల్స్ మోటివేషన్) :

తన సోదరుడు, ఏపీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దంపతులు ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డికి అప్పు ఇవ్వడం ఏపీలో హాట్ టాపిక్ అయింది. దీనిపై కాంగ్రెస్ కడప ఎంపీ అభ్యర్థి షర్మిల మాట్లాడుతూ.. జగన్ నాకు అప్పు ఇచ్చారు.. ఆ విషయం నేను అఫిడవిట్ లో చేర్చానని క్లారిటీ ఇచ్చారు.

7



## ఆదిలాబాద్, నిజామాబాద్ పరిశ్రమలను పునరుద్ధరిస్తాం

● ఎన్నికల జనజాతర సభల్లో సిఎం రేవంత్ రెడ్డి

ఆదిలాబాద్/నిజామాబాద్,ఏప్రిల్22(పీపుల్స్ మోటివేషన్) :



సెప్టెంబర్ 17లోపు చక్కెర పరిశ్రమను పునరుద్ధరిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. పసుపు బోర్డు ఏర్పాటుపై మోదీ ఇచ్చిన ప్రకటనలో ఎక్కడా నిజామాబాద్ పేరు లేదన్నారు. నిజామాబాద్‌లోనే బోర్డు ఏర్పాటు అని స్పష్టంగా చెప్పకుండా నోట్ విడుదల చేశారని విమర్శించారు. నిజామాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన 'జనజాతర' సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఎన్నికలు అయ్యాక బోర్డును ఎక్కడ ఏర్పాటు చేస్తారో తెలియదన్నారు. 'నిజామాబాద్ అంటే నాకు ప్రత్యేక అభిమానం. అధికారంలోకి రాగానే చక్కెర పరిశ్రమలు పునరుద్ధరణ గురించి ఆలోచించాం. ఇందుకోసం మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేశాం. కవిత ఎంపీగా ఉన్నప్పుడు ఇక్కడి రైతులను పట్టించుకోలేదు. పసుపు బోర్డు ఏర్పాటుపై బాండు రాసి ఇచ్చి భాజపా ఎంపీ అర్వింద్ మోసం చేశారు. కేంద్రంలో కాంగ్రెస్ కూటమి తప్పక ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది. చక్కెర పరిశ్రమ, పసుపు బోర్డులను జీవన్‌రెడ్డి సాధిస్తారు. దేవుడు గుడిలో ఉండాలి.. భక్తి గుండెల్లో ఉండాలి. కానీ, మోదీ దేవుడిని, భక్తిని ఓట్లుగా మార్చుకుంటున్నారు. విపత్కర పరిస్థితుల్లో ఉన్న దేశాన్ని కాపాడాలంటే మళ్లీ కాంగ్రెస్ గెలవాలి'అని రేవంత్‌రెడ్డి అన్నారు. నిజామాబాద్ లో ఎంపీ అభ్యర్థిగా ఉన్న జీవన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు ఇచ్చారు. నిజామాబాద్ లో పెండింగ్ లో ఉన్న పనులన్నీ చేసే పూచీ తనదే అని హామీ ఇచ్చారు. బోధన్ షుగర్ ఫ్యాక్టరీని కూడా త్వరలో తెరిపించే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# పది ఫలితాలలో మెరిసిన బీరవోలు పల్లె రైతు బిడ్డ

- నంద్యాల గురురాజా పాఠశాలలో 594 మార్కులు సాధించిన విద్యార్థి హర్షిత



నంద్యాల/రుద్రవరం, ఏప్రిల్ 22 (పీపుల్స్ మోటివేషన్):-

పది ఫలితాలలో ఓ పల్లె రైతుబిడ్డ 594 మార్కులు సాధించి నంద్యాలలోని గురురాజ పాఠశాలలో మొదటి స్థానంలో నిలిచింది. వివరాల్లోకెళితే రుద్రవరం మండలంలోని బి రవోలు గ్రామానికి చెందిన పుల్లారెడ్డి, శిరీష దంపతుల కుమార్తె ఎం హర్షిత నంద్యాలలోని గురురాజ పాఠశాలలో 10వ తరగతి చదివి పరీక్షలు రాసి పాఠశాల లో అందరి విద్యార్థుల కన్నా మెరుగైన ఫస్ట్ ర్యాంక్ సాధించింది. దీంతో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులతో ప్రశంసలు అందుకుంది. తమ కూతురు పదో తరగతి పరీక్షల్లో ఇలా మొదటి ర్యాంకు సాధించినందుకు తమకెంతో ఆనందంగా ఉందని విద్యార్థిని తల్లిదండ్రులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. తాము కష్టపడి చదివించినందుకు తల్లిదండ్రుల పేరు నిలబెట్టిందన్నారు. గ్రామానికి చెందిన విద్యార్థి మొదటి స్థానంలో నిలిచడంతో గ్రామస్తులు ఆ విద్యార్థిని అభినందించారు.

# పదవ తరగతి ఫలితాలలో మోడల్ స్కూల్ బాలికల హవా



నంద్యాల/రుద్రవరం, ఏప్రిల్ 22 (పీపుల్స్ మోటివేషన్):-

మండలంలో పదవ తరగతి ఫలితాల్లో 90.36% మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. వీరిలో బాలికల 95% గాను బాలురు 85% గా ఉన్నారు. వీరిలో మొదటి మరియు మూడవ స్థానాలను ఏపీ మోడల్ స్కూల్ బాలికలు కైవసం చేసుకోగ రెండవ స్థానాన్ని జడ్పీహెచ్ఎస్ యల్లావత్తుల విద్యార్థి కైవసం చేసుకున్నాడు. మొదటి స్థానంలో రుద్రవరం కి చెందిన పగిడి రాంబాబు కుమార్తె పగిడి జశ్విత 576, రెండవ స్థానంలో జడ్పీహెచ్ఎస్ యల్లావత్తుల నుండి ఎస్.హరినాథ్ 570, మూడవ స్థానంలో జి.మానస లక్ష్మి 565, మార్కులు సాధించినట్లు మండల విద్యాధికారి కోటయ్య తెలిపారు. ఆయన సిబ్బంది తో కలిసి మొదటి స్థానం కైవసం చేసుకున్న విద్యార్థిని ఇంటికి వెళ్లి మిఠాయిలు ఇచ్చి అభినందించారు. వీరి వెంట సురేష్ కుమార్, కిరణ్ కుమార్, ఖలీల్, జోష్న, శేఖర్, శ్రీను, రామయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొదటి స్థానం కైవసం చేసుకున్న విద్యార్థిని పి.జశ్విత మాట్లాడుతూ ఎంఈఓ, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు మా ఇంటికి రావడం ఎంతో సంతోషంగా ఉందని, తన కృషికి సహాయపడిన తల్లిదండ్రులకు మరియు ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలుపుతూ తాను ఉన్నత చదువులు చదివి ఐఏఎస్ అవ్వడం తన కల అని తెలిపారు.

# అభివృద్ధి చేసే బాధ్యత నాది-గౌరు చరిత రెడ్డి

గడివేముల, ఏప్రిల్ 22 (పీపుల్స్ మోటివేషన్):-



గడివేముల మండలం ఆళ్లగడ్డ, భుజునూరు,గ్రంథివేముల గ్రామలలో సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామాలలో పర్యటించి సమస్యలు తెలుసుకుంటూ రాబోయే ఎన్నికల్లో రెండు ఓట్లు సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని, నియోజకవర్గంలో గ్రామాలలో అభివృద్ధి చేసే బాధ్యత నాది అని,ఈ వైసిపి ప్రభుత్వం లో ఏ అభివృద్ధి జరగలేదు అని,చంద్రబాబు గారిని ముఖ్యమంత్రి గా గెలిపించుకోవాల్సిన అవసరం మన రాష్ట ప్రజలకు చాలా అవసరం అని అభ్యర్థిస్తున్న పాణ్యం మాజీ ఎమ్మెల్యే టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి గౌరు చరిత రెడ్డి. ఈ కార్యక్రమంలో బుజునూరు గ్రామానికి సుబ్బారాయుడు తో పాటు 10 కుటుంబాలు గౌరు చరిత రెడ్డి గారి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మాజీ ఎంపీపీ వంగాల శ్రీనివాసరెడ్డి,మురళీ రెడ్డి,చిందుకురు సర్పంచ్ అనసూయమ్మ, బిలకల గూడూరు రఫిక్,ఫరూఖ్ బుజునురు పంట రామచంద్ర రెడ్డి,దిలీప్ కుమార్ రెడ్డి,బొల్లవరం సుభద్రమ్మ, పెసరవాయి వద్దు లక్ష్మీ దేవీ, గ్రంధి వేముల రామ్మోహన్ రెడ్డి,సుధాకర్ రెడ్డి,రసూల్ జామల్, గని హర్ష,బిలకల గూడూరు ప్రకాష్ రెడ్డి,మరియు టీడీపీ బిజెపి జానసేనా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డోన్‌లో గెలుపు ప్యాపిలి కీలకం కావాలి





- ఈసారి మండలంలో8000 మెజార్టీ తథ్యం
- ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పని చేయాలి
- కూటమి అధికారంలో వస్తేనే అభివృద్ధి
- డోన్ ఎన్డిఏ కూటమి అభ్యర్థి కోట్ల జయ సూర్య ప్రకాష్‌రెడ్డి

ప్యాపిలి, ఏప్రిల్ 22 (పీపుల్స్ మోటివేషన్) :

రాబోయే ఎన్నికల్లో కూటమి అభ్యర్థి విజయంలో ప్యాపిలి మండలం కీలకము కావాలని, మండలంలోని గుడిపాడు పంచాయతీలో సూపర్ సిక్స్ పథకాల గురించి గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లకు వివరించి చెప్పడంఈసారి ప్యాపిలి మండలంలో మెజార్టీ ఖాయమని, ఆ దిశగా కూటమి నాయకులను కలుపుకొని పోయి టిడిపి నాయకులు కార్యకర్తలు బీజేపీ నాయకులు జనసేన నాయకులు కష్టపడి పని చేయాలని డోన్ టిడిపి ఇన్చార్జ్ కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఎన్నికల్లోను టీడీపీ గెలుపుకు ప్యాపిలి మండలం కీలకంగా ఉందని, అయితే ఈసారి మాత్రం నాయకులకు కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని, అందరూ సీనియర్ నాయకులని ఎన్నికల్లో ఎలా ముందుకు వెళ్లాలో అవగాహన ఉందని, అందుకే ప్యాపిలి మండలంలో ప్రచార కమిటీ ద్వారా పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లి ఎన్నికల్లో ఘనవిజయం సాధించేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు. పార్టీలో ఉన్న సమస్యలను పరిష్కరించడంలో ఎల్లప్పుడూ ముందుంటా మని, అలాగే ప్రతి నాయకునికి కార్యకర్తకు అండగా ఉంటామని, 24వ తేదీన జరిగే నామినేషన్ కార్యక్రమానికి, 24వ తేదీన జరిగే అధినేతల ప్రచార సభలకు పెద్ద ఎత్తున నాయకులను కార్యకర్తలను అప్రమత్తం చేయాలని ఆయన కోరారు. మండలంలో ప్రచార కమిటీలు ఎలా పనిచేయాలి, ఏ విధంగా ముందుకు వెళ్ళాలి, ఏ విధంగా వెళితే మండలంలో తెలుగుదేశం పార్టీ ఎలా అత్యధిక మెజార్టీ వస్తుంది అనేదాన్ని మీద చర్చించి సలహా లు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గోరంట్ల,చిన్న వెంకటరెడ్డి, శ్రీరామిరెడ్డి వై నాగేశ్వరరావు యాదవ్ , జనసేన పార్టీ నాయకులు ఆల మోహన్ రెడ్డి, టిడిపి మండల అధ్యక్షుడు రామసుబ్బయ్య, బత్తుల రమేష్ రెడ్డి, మాజీ ఎంపీపీతోప్పెల శ్రీనివాసులు, వెంకటరమణ ఆచారి, పెద్ద పూజర్ల జింకలగోపాలు,ఓబులేసు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నేను నియోజకవర్గ అభివృద్ధి విజన్....!



- ముచ్చటగా మూడు నెలలు కాకముందే కేసీఆర్ వైపు ప్రజల చూపు
- అభివృద్ధిని కుంటుపరచాలని చూస్తే సహించేది లేదు
- మీకు దమ్ముంటే నా అవినీతిని బయటపెట్టి మాట్లాడండి

నెక్కొండ, ఏప్రిల్ 22 (పీపుల్స్ మోటివేషన్):-

నెక్కొండ మండల కేంద్రంలో సోమవారం నాడు పార్లమెంటు ఎన్నికల దృశ్య సన్నాక సమావేశం బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సంఘాని సూరయ్య అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే పెద్ది. సుదర్శన్ రెడ్డి, మహబూబాబాద్ పార్లమెంట్ అధ్యక్షురాలు మాలోత్. కవిత, జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న హాజరయ్యారు. పెద్ది స్వప్న మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఎమ్మెల్యే ఎలక్షన్లలో అహర్నిశలు మా కుటుంబ సభ్యులతో కష్టపడిన ఫలితం దక్క లేకపోయిందని మా ఓటమికి కారకులైన వారి చిట్టా మా దగ్గర పూర్తిస్థాయిలో ఉందని విడిచేదే లేదని వారు తేల్చి చెప్పారు.నెక్కొండ మండల బీఆర్ఎస్ పార్టీలో ఒకటి రెండు చీడపురుగులు ఉన్నాయని వాటిని తొలగించే ప్రయత్నం చేస్తే కచ్చితంగా మహబూబాబాద్ ఎంపీ ఎలక్షన్లో గెలుపు మన వైపే ఉంటుందని వారు తెలిపారు. ఇటీవలే సీఎం రేవంత్ రెడ్డి మహబూబాబాద్ సమావేశంలో పాల్గొని ఆగస్టు 15న ప్రజలకు రుణమాఫీ చేస్తామని మరి ఆగస్టు 15 ఈ సంవత్సరమా వచ్చే సంవత్సరమా లేక ఇంకా రెండు సంవత్సరాల తరువాతన అని పొంతన లేని సమాధానం ఇచ్చి ప్రజలను మోసం చేస్తున్నారని వారు విమర్శించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజలు నన్ను ఓడించినందుకు నా ఓటమి నేను ఒప్పుకుంటున్నాని కానీ నేను మండల ప్రజలకు ఏనాడు కూడా ఇబ్బంది పెట్టే పనులు చేయలేదని ప్రతి ఒక్కరిని నా సొంత బిడ్డల్లా చూసుకున్నా కానీ నన్ను ఓటమిపాలు చేసినందుకు బాధగా ఉందని మండల ప్రజలకు నేనేం తక్కువ చేశానని వారు చింతించారు. కొంతమంది చీడపురుగులు పార్టీలో ఉండి పార్టీకి చెడ్డ పేరు తీసుకొస్తున్నారని అలాంటివారు వారి ఇష్టపూర్వకంగా పార్టీలో నుంచి వెళ్లిపోవచ్చని వారు స్వచ్ఛందంగా సమాధానమిచ్చారు. నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మండలానికి ప్రత్యేక జీవోలు పథకాలు ఎన్నో పనులు తీసుకొచ్చానని కరోనా కష్టకాలంలాంటి పరిస్థితుల్లో కూడా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కంటికి రెప్పలా కాపాడుకున్నాని వారు అన్నారు. అకాల వర్షాల కారణంగా ప్రజలకు రెండు సంవత్సరాలు పంట నష్టపరిహారం చెక్కులు అందజేసి ప్రజలను ఆదుకున్నానని వారు తెలిపారు. యంత్ర పరికరాలను సబ్సిడీలో తప్పుడు జీవోలు తీసుకువచ్చి ప్రజలకు అందజేశానని కొంతమంది చెన్నారావుపేట మండల ప్రజలు నాపై కేసులు బనాయించారు. ప్రస్తుత ఎమ్మెల్యేకు సిగ్గు,శరం ఉంటే నేను చేసిన తప్పును రుజువు చేసి చూపించాలని ఎమ్మెల్యే మాధవరెడ్డి పై విరుచుకుపడ్డారు. పెద్దకొర్పోల్,నాగారం మధ్యలో ఉన్న వట్టేవాగును అహర్నిశలు కష్టపడి నా రక్తాన్ని నీరు చేసుకొని తీసుకువస్తే ఆ జీవోను రద్దు చేసి బహుమతిగా ఇవ్వడం సిగ్గుచేటని తాజా ఎమ్మెల్యే పై నిప్పులు చెరిగారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీల లో రైతు పండించిన ధాన్యానికి క్వింటాకు 500 బోనస్ ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు దాటే వేసే ప్రయత్నం చేస్తున్నారని. ఒకవేళ అదే గనుక జరుగుతే రైతులకు అన్యాయం జరుగుతుంటే కళ్ళారా చూస్తూ ఊరుకోమని మార్కెట్ మార్కెట్ యార్డులలో టెంట్ వేసుకొని ధర్నాలు రాస్తారోకోలు చేయడానికి కూడా వెనుకాడమని కాంగ్రెస్ ప్రభుత్వం పై సవాల్ విసిరారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అక్రమాలను అన్యాయలను ప్రజలు గుర్తించి బుద్ధి చెప్పేలా పార్లమెంటు ఎన్నికలలో మహబూబాబాద్ బిఆర్ఎస్ అభ్యర్థి మాలో కవితను భారీ మెజార్టీతో గెలిపించి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చెంపపెట్టుల చేయాలని వారు ప్రజలకు తెలిపారు. మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి కవిత మాట్లాడుతూ ప్రజలందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం గురించి అర్థమయ్యే ఉంటుందని. ముచ్చటగా మూడు నెలలు కాకముందే ప్రజలంతా కేసీఆర్ వైపు చూస్తున్నారని తెలిపారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటు వేసి నెత్తి నోరు కొట్టుకుంటున్నారని కాంగ్రెస్ చేసే పనులంతా ప్రజలు పసిగడుతున్నారని తెలిపారు. రైతు బంధు రాలే రైతు బీమా రాలే అది మన కేసీఆర్ ప్రభుత్వం ఉంటే అప్పు సప్పు చేసిన ప్రతి రైతుకు మేలు కలిగేలా చేసే వారిని వారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రైతుబంధు గోవిందా .... రైతు బీమా గోవిందా... కళ్యాణ లక్ష్మి గోవిందా... రెండు లక్షల రుణమాఫీ గోవిందా అని పాట పాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు. నాపై కొంతమంది తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని నెక్కొండ మండల ప్రజలు కోరుకున్నట్లు వారికి అవసరం ఉన్న రైళ్లను ఆల్టింగ్లకు స్వయంగా ప్రత్యేక జీవోలు తీసుకువచ్చింది నేనేనని వారు తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది ఉన్న నేను కూతవేటు దూరంలో ఉంటానని ఎవరికి ఎలాంటి సమస్యలు ఉన్న నన్ను స్వయంగా కలవచ్చని వారన్నారు. ఇప్పటికైనా ప్రజలు గుర్తించి మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థురాలుగా నన్ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది.స్వప్న,జడ్పీటీసీ సరోజన హరికిషన్,ఎంపీపీ జాటోత్.రమేష్,వైస్ ఎంపీపీ కర్పూరపు.శ్రీనివాస్,సొసైటీ చైర్మన్ మారం.రాము,బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సంగని.సూరయ్య,నాయకులు గుంటుక.సోమయ్య,అబ్దుల్ నబీ,కొమ్ము రమేష్ యాదవ్,తాటిపెల్లి.శివ కుమార్,సారంగం తదితరులు పాల్గొన్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
మంగళవారం | ఏప్రిల్ | 23 | 2024


# దొంగల ముఠా లీడర్ జగన్..జనసునామీలో జగన్ ప్రభుత్వం కొట్టుకుపోవడం ఖాయం




- బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి
- రైతులను మోసం చేసినందుకా మళ్ళీ పోచాకు ఎంపీ టికెట్టు ఇచ్చావ్ జగన్
- జగన్ పాలనలో రాష్ట్రం ఆగమాగమైనది,
- తాగునీరు, సాగునీరు ఇప్పించలేని వైసీపీ ఎంపీ, ఎమ్మెల్యేలు మళ్ళీ మనకు అవసరమా?
- దానకర్ణుడు, దేశతొలి పోరాట వీరుడు పుట్టిన గడ్డ ఉయ్యాలవాడకు ఎంపీ పోచా చెడ్డపేరు తెచ్చారు
- నంద్యాల పార్లమెంట్లోని ఏడు అసెంబ్లీ, ఎంపీ స్థానం టీడీపీ గెలువబోతోంది.
- చంద్రబాబును ముఖ్యమంత్రి చేసి రాష్ట్ర ప్రజల కష్టాలు తొలగిద్దాం.
- ఎంపీగా డాక్టర్. బైరెడ్డి శబరిని భారీ మెజారిటీతో గెలిపించండి
- మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి

**నంద్యాల, ఏప్రిల్ 22 (పీపుల్స్ మోటివేషన్) :**

రాష్ట్రంలో ప్రకృతి వనరులు దోపిడీకి గురౌతున్నాయని, దొంగల ముఠాకు లీడర్ వై ఎస్ జగన్ అని, రైతులకు నాసిరకం విత్తనాలు అంటగట్టి నట్టేట ముంచిన నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డికి మళ్ళీ ఎంపీ అభ్యర్థిగా టిక్కెట్ ఇచ్చావా జగన్ అంటూ, నంద్యాల లోక్ సభ అభ్యర్థి డాక్టర్. బైరెడ్డి శబరితో పాటు ఏడు అసెంబ్లీ స్థానాలను టీడీపీ గెలువబోతోందని, జన సునామీలో జగన్ ప్రభుత్వం కొట్టుకుపోవడం ఖాయమని, చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకొని రాష్ట్ర ప్రజల కష్టాలు తొలగించుకుందామని, జగన్ ప్రభుత్వంలో రాష్ట్రం ఆగమాగమైందని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నంద్యాల టీడీపీ లోక్ సభ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్. బైరెడ్డి శబరి వేలాది టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలతో తరలివచ్చి నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం నంద్యాల నూనెపల్లె జంక్షన్ లో జరిగిన ప్రచారసభలో బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. సిఎం గా ఒక్కఅవకాశం ఇవ్వాలని జగన్ ప్రజలను వేడుకొని ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్ర ప్రజల కష్టాలు తొలగించకుండా అన్ని వ్యవస్థలను చిన్నాభిన్నం చేసి రాష్ట్ర సంపదను వైసీపీ నాయకులు లూటీ చేశారని ఆరోపంచారు. నంద్యాల జిల్లాలో కరువుకు కారకులు వైసీపీ ఎంపీ, ఎమ్మెల్యే లే అని, రైతులకు సాగునీరు ఇవ్వలేమని అధికారులతో నోటీసులు ఇప్పించిన ఘనత ఈ వైసీపీ ప్రజాప్రతినిధులకే దక్కిందని, గ్రామాల్లో, పట్టణాల్లో తాగునీటి కష్టాలకు కారకులు వీరేనని, మళ్ళీ వీరిని ఎంపీ, ఎమ్మెల్యేలు గా గెలిపించుకోవడం అవసరమా అని బైరెడ్డి ప్రశ్నించారు. అలగనూరు రిజర్వాయర్ కుంగి పోయి చుక్కనీరు లేకుండా ఇదేళ్ళు అవుతున్నా జగన్ ప్రభుత్వం పట్టించుకోలేదని, సిఎం ను అడిగే ధైర్యం ఎంపీ, ఎమ్మెల్యే లకు లేకపోవడం ఛిగ్గుచేటన్నారు. దానకర్ణుడు బుడ్డా వెంగళరెడీ, దేశ తొలి పోరాట వీరుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పుట్టిన ఊరిలో పుట్టి రైతులకు నాసిరకం విత్తనాలు అందిస్తూ రైతులను నట్టేట ముంచి అక్రమంగా సంపాదన కోసం అడ్డమైన గడ్డితింటూ ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి ఎంతో ఘన చరిత్ర ఉన్న నంద్యాలకు, తను పుట్టిన ఉయ్యాలవాడకు చెడ్డపేరు తెచ్చారని బైరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కాటసాని, శిల్పా కుటుంబాలతో పాటు గంగుల, బుగ్గనలు కూడా ఓడిపోతున్నారని, ఎన్ఎండి ఫరూక్, భూమా అఖిలప్రియ, కోట్ల జయ సూర్యప్రకాష్ రెడ్డి, జయసూర్య, బుడ్డా రాజశేఖర్ రెడ్డి, గౌరు చరిత, బి సి జనార్ధన్ రెడ్డిలు ఎమ్మెల్యే లుగా, ఎంపీ గా డాక్టర్. బైరెడ్డి శబరి లు భారీ మెజారిటీతో గెలువబోతున్నారని బైరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం నంద్యాల టీడీపీ ఎంపీ అభ్యర్థి డాక్టర్. బైరెడ్డి శబరి, అసెంబ్లీ అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ లతో పాటు టిడిపి, బీజేపీ, జనసేన నాయకులు పాల్గొని ప్రసంగించారు.



# అట్టహాసంగా సిపిఐ అభ్యర్థి రామచంద్రయ్య నామినేషన్

**పత్తికొండ, ఏప్రిల్ 22 (పీపుల్స్ మోటివేషన్):**

ఇండియా కూటమి బలపరిచిన పత్తికొండ నియోజకవర్గం సిపిఐ అసెంబ్లీ అభ్యర్థిగా పి. రామచంద్రయ్య సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. రామచంద్రయ్య నామినేషన్ అట్టహాసంగా జరిగింది. నామినేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె. నారాయణ హాజరయ్యారు. పత్తికొండ, తుగ్గలి, మద్దికేర, వెల్దుర్తి, క్రిష్ణగిరి మండలాల నుండి సిపిఐ శ్రేణులు వేలాదిగా తరలివచ్చారు. ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి ర్యాలీ ప్రారంభమై సుంకం గేట్, తేర్ బజార్ మీదుగా గుత్తి సర్కిల్ వరకు కొనసాగింది. ఈ ప్రదర్శనలో ఎర్రజెండాలు రెపరెపలాడాయి. ప్రదర్శన ముందు భాగంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వెంకటరాముడు, నాగరాజు, నంద్యాల జిల్లా కార్యదర్శి శివయ్య లు ఆలపించిన విప్లవ గేయాలు, డప్పు వాయిద్యాలు పట్టణ ప్రజలను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి బి. గిడ్డయ్య అధ్యక్షతన జరిగిన బహిరంగ సభను ఉద్దేశించి సిపిఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ, సిపిఐ అసెంబ్లీ అభ్యర్థి పి. రామచంద్రయ్య, కర్నూలు పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రాం పుల్లయ్య యాదవ్, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె. రామాంజనేయులు ప్రసంగించారు. నిత్యం ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటాలు చేసే రామచంద్రయ్యను గెలిపించాలన్నారు. బిజెపికి ప్రత్యక్షంగా తెలుగుదేశం, జనసేన పార్టీ లు, పరోక్షంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇస్తున్నాయని, ప్రజలు ఈ పార్టీలకు ఎవరికి ఓటు వేసిన మోడీకి వేసినట్లేనన్నారు. ఇండియా కూటమి బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకొని రాష్ట్ర భవిష్యత్తును బాగు చేసుకోవాలన్నారు. పత్తికొండ నియోజకవర్గం సిపిఐ అసెంబ్లీ అభ్యర్థి పి.రామచంద్రయ్య కంకి కొడవలి గుర్తుకు, కర్నూలు పార్లమెంట్ అభ్యర్థి రాం పుల్లయ్య యాదవ్ హస్తం గుర్తుకు తమ అమూల్యమైన ఓటు వేసి, వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి రామలక్ష్మి కి నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆవుల శేఖర్, నక్కి లెనిన్ బాబు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు ఎస్. ఎన్. రసూల్, మునెప్ప, మాజీ జిల్లా కార్యదర్శి పి. భీమ లింగప్ప, జిల్లా కార్యవర్గ సభ్యులు నబి రసూల్, డి. రాజా సాహెబ్, అజయ్ బాబు, మద్దిలేటి శెట్టి, రంగన్న, రామకృష్ణారెడ్డి, చంద్రశేఖర్, కారుమంచి, భాస్కర్ యాదవ్, పంపన్న గౌడ్, తుగ్గలి, మద్దికేర, వెల్దుర్తి, క్రిష్ణగిరి మండలాల కార్యదర్శులు సుల్తాన్, నాగరాజు, కృష్ణ, ఖలీల్, పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, బొంతి రాళ్ల సర్పంచ్ రవి మోహన్, జిల్లా సమితి సభ్యులు గురుదాస్, సురేంద్ర కుమార్, కారన్న, కృష్ణయ్య, తిమ్మయ్య, పెద్ద ఈరన్న, నంద్యాల జిల్లా సిపిఐ నాయకులు రాధాకృష్ణ, పులి శేఖర్, లక్ష్మీనారాయణ, పార్టీ ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.




# టిడిపి ప్రభుత్వంలో ఉచిత ఇసుక విధానం

- భవన నిర్మాణ రంగం కార్మికుల సమావేశంలో పాల్గొన్న టి.జి భరత్



**కర్నూలు, ఏప్రిల్ 22 (పీపుల్స్ మోటివేషన్) :**

తమ తెలుగుదేశం ప్రభుత్వం రాగానే రాష్ట్రంలో ఉచిత ఇసుక విధానం అమలుచేస్తామని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టి.జి భరత్ అన్నారు. మౌర్య ఇన్‌లోని పరిణయ హాల్‌లో జరిగిన భవన నిర్మాణ కార్మికుల సమావేశంలో టి.జి భరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని రంగాలు వైసీపీ పాలనలో కుదేలైపోయాయన్నారు. భవన నిర్మాణ సామాగ్రి, ముడి సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే ఇసుక ఉచి తంగా అందిస్తామని తెలిపారు. భవన నిర్మాణ కార్మికులకు అన్నివిధాలా అండగా ఉంటామన్నారు. ఇక తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే కర్నూలుకు పరిశ్రమలు తీసుకొస్తానని చెప్పారు. కులం, మతం చూడకుండా ప్రజలందరూ ఓటు వేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన అసెంబ్లీ ఇంచార్జి అర్షద్, టిడిపి నాయకులు బొల్లెద్దుల రామకృష్ణ, దేవా తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షా ఫలితాలలో 562 మార్కులు సాధించిన భార్గవి



**పత్తికొండ, ఏప్రిల్ 22 (పీపుల్స్ మోటివేషన్) :**

పత్తికొండ జిల్లా పరిషత్ బాలికోనత పాఠశాల విద్యార్థిని భార్గవికి పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 562 మార్కులు సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భ్రమరాంబ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాలలో విద్యార్థినిని ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది అభినందించారు. అశ్విత 529, ఆస్మా భాను 511, శ్రీజ 505 మార్కులు సాధించారని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మశ్రీ, సునీత,పద్మావతి, సత్యనారాయణ పాల్గొన్నారు.

## టీడీపీలో చేరిన వైఎస్సార్‌టీయూసి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు వై.వి రమణ

- టి.జి భరత్ కార్యాలయంలో పార్టీలో చేరిన పలు యూనియన్ల నాయకులు
- తమ ప్రభుత్వం వచ్చాక కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామన్న టి.జి భరత్



**కర్నూలు, ఏప్రిల్ 22 (పీపుల్స్ మోటివేషన్):-**

తమ ప్రభుత్వం వచ్చాక కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టి.జి భరత్ అన్నారు. నగరంలోని టి.జి భరత్ కార్యాలయంలో వైఎస్సార్‌టీయూసి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు వై.వి రమణతో పాటు మున్సిపాలిటీ రెగ్యులర్ యూనియన్, మున్సిపాలిటీ ఆప్కాస్ యూనియన్, ఇంజినీరింగ్ సెక్షన్ రెగ్యులర్, ఆప్కాస్ యూనియన్, జనరల్ హాస్పిటల్ ఆప్కాస్ వర్కర్లు, రైల్వే ఆప్కాస్ వర్కర్ల నాయకులు, సిబ్బంది తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. టి.జి భరత్ వీరికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం టి.జి భరత్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో అన్ని వర్గాలు నష్టపోయాయన్నారు. తెలుగుదేశం పార్టీతోనే న్యాయం జరుగుతుందని తెలుసుకొని పార్టీలో చేరిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. తమ ప్రభుత్వం రాగానే కార్మికుల సమస్యలు ఒక్కొక్కటికీ పరిష్కరించే దిశగా ముందుకు వెళతామని పేర్కొన్నారు. రోజురోజుకూ తెలుగుదేశం పార్టీ మరింత బలపడుతోందన్నారు. ప్రజలందరూ ఈ ఐదేళ్ల పాలన చూసి విసిగిపోయారన్నారు. పార్టీలో చేరిన వారిలో ఎం.వి నారాయణ, స్వాములు, పి. వెంకటరమణ, ఎస్. ప్రభాకర్ రెడ్డి, రత్నం, సి. రాజు, నాగరాజు, చంద్ర, సి. రమేష్, లక్ష్మయ్య, తదితరులు ఉన్నారు. వైఎస్సార్‌టీయూసి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు వై.వి రమణ మాట్లాడుతూ కర్నూలు ప్రజలకు సంక్షేమంతో పాటు అభివృద్ధి అందించాలన్న లక్ష్యంతో రాజకీయాల్లోకి వస్తున్న టి.జి భరత్‌కు మద్దతు తెలుపుతున్నామన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో తమ సమస్యలు పరిష్కరించుకుంటామన్నారు. కర్నూల్లో టి.జి భరత్ బాటలో పయనిస్తామని పేర్కొన్నారు. నిస్వార్థంగా సేవ చేసే టి.జి భరత్‌ను తామంతా కష్టపడి గెలిపించుకుంటామన్నారు.

## స్వామి ఆశిస్సులతో ఎంపిగా విజయం సాధిస్తా

**యాదాద్రి భువనగిరి, ఏప్రిల్ 22 (పీపుల్స్ మోటివేషన్) :**

తనకు యాదగిరి లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆశీస్సులు మెండుగా ఉన్నాయని, స్వామి వారి దయతో పార్లమెంట్ ఎన్నికల్లో తప్పక విజయం సాధిస్తానని భువనగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ అన్నారు. సోమవారం ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునిత మహేందర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులతో కలిసి క్యామ మల్లేష్ తమ కుటుంబ సమేతంగా శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం క్యామ మల్లేష్ మాట్లాడుతూ నియోజవర్గ ప్రజల అండ, స్వామి వారి ఆశీస్సులు మెండుగా ఉన్నాయన్నారు. త్వరలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి గడ్డపై బీఆర్ఎస్ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు పదేళ్ల బీఆర్ఎస్ పాలనను నేటికీ గుర్తు చేసుకుంటున్నారని, కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచాయన్నారు. ఎంపీ ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ అత్యధిక స్థానాల్లో గెలుస్తుందన్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# రెండుసార్లు టీడీపీ అభ్యర్థిని మార్చిన చంద్రబాబు ఎవరికి ష్యూరిటీ? దేనికి గ్యారంటీ?







- 'కోట్ల'ఆత్మ క్షోభించేలా టీడీపీ అభ్యర్థి సూర్యప్రకాశ్ రెడ్డి పనులు
- అభివృద్ధి చూపిస్తాం రమ్మని సవాల్ విసిరి వారమైనా 'కోట్ల' నుంచి స్పందన లేదు
- సారా కాయడం, దొంగ మైనింగ్ చేసుకోమనడమా మీరు చెప్పే అభివృద్ధి?
- డోన్ ఫ్లైఓవర్ పొడవు ఎందుకు పెరుగుతూ పోయిందో ప్రజలకు తెలుసు
- 'కోట్ల' సొంత మండలం కోడుమూరుకూ నీరిచ్చింది మా ప్రభుత్వం కాదా?
- వచ్చే మన ప్రభుత్వంలో కార్యకర్తలను రాజులుగా చేస్తాం
- మీ సొంత గ్రామం లద్దగిరికి కూడా వచ్చే మా ప్రభుత్వంలో రోడ్డేస్తాం
- ఏళ్లకేళ్ల తమరి ఏలికలో డోన్ లో గాంధీ విగ్రహాన్ని కూడా పట్టించుకోలేదే?
- కార్యకర్తల త్యాగం, ప్రజల నమ్మకం వల్లే గెలిచా..హ్యాట్రిక్ సాధిస్తాం
- 75 ఏళ్ళ వయసున్న చంద్రబాబు యువత భవితనెలా నిర్మిస్తారు?
- పదివేల మందితో మంత్రి బుగ్గన నామినేషన్ ర్యాలీ
- అభివాదం చేసిన ఆర్థిక మంత్రిని మనసారా ఆశీర్వదించిన ప్రజలు
- నామినేషన్ దాఖలు అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆర్థిక మంత్రి బుగ్గన

**డోన్, ఏప్రిల్ 22 (పీపుల్స్ మోటివేషన్):**

ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ డోన్ పట్టణంలో చేపట్టిన నామినేషన్ ర్యాలీ ఎన్నికల అనంతర విజయోత్సవ ర్యాలీని తలపించింది. వేలాది మంది ప్రజలు తరలివచ్చి మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ను రోడ్డు పొడవునా మనసారా చిరునవ్వులతో ఆశీర్వదించారు. స్థానిక ఆర్డీవో కార్యాలయంలో నామినేషన్ పత్రాలను దాఖలు చేసిన అనంతరం మంత్రి స్వగృహం నుంచి పూలవర్షంలో భారీ ర్యాలీ జరిగింది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కండువాలు, టోపీలు ధరించి పార్టీ జెండాలను సూచించే బెలూన్లను పట్టుకుని మంత్రి వాహనం వెంట నడుస్తూ మంత్రి బుగ్గనను నడిపించారు. నారాయణ ఇంగ్లీష్ మీడియం హై స్కూలు చిన్నారులు సైతం మంత్రికి అభివాదం చేశారు. జై జగన్..జై బుగ్గన నినాదాలతో పాత బస్టాండ్ సర్కిల్ మార్మోగింది. ఇందిరా నగర్ లో దుకాణాలు, హోటళ్ల వ్యాపారులు, అపార్టుమెంటుల్లో కుటుంబాలు మంత్రి బుగ్గనకు చేతులెత్తి దండం పెడుతూ తమ మద్దతు తెలిపారు. మళ్లీ గెలిచేది రాజారెడ్డే..వచ్చేది జగన్ ప్రభుత్వమే అంటూ నినాదాలు చేశారు. మహిళలు, చిన్నారులు, వృద్ధులు సైతం మంత్రి నామినేషన్ ర్యాలీకి మండుటెండను సైతం లెక్కచేయకుండా పెద్దఎత్తున తరలివచ్చారు. ప్రత్యేక డ్రోన్ సాయంతో పూలవర్షం కురిపించడంతో పార్టీ శ్రేణులు మరింత ఉత్సాహంగా ముందుకు కదిలారు. కంబాలపాడు సర్కిల్ దాటాకా ప్రభుత్వ బాలికల పాఠశాలలో చదివే ఓ చిన్నారి జై జగన్ అంటూ జేజేలు పలికింది. అనంతరం తరగతులు ముగించుకుని ఇంటికి వెళ్తోన్న ప్రభుత్వ పాఠశాల చిన్నారులంతా ప్రహరీ గోడ దగ్గరకు పరిగెత్తుకుంటూ వచ్చి ముక్తకంఠంతో జై జగన్ మామయ్యా అంటూ కేరింతలు కొట్టారు. ఆ తర్వాత మంత్రి బుగ్గన ర్యాలీ ఫ్లై ఓవర్ కింద నుంచి పాత బస్టాండ్ సర్కిల్ వద్దకు చేరగానే భారీ గజమాలతో అభివృద్ధికి కృతజ్ఞతగా పార్టీ కార్యకర్తలు ఘనంగా సత్కరించారు. మంత్రి బుగ్గన కోసం వచ్చిన అభిమానులతో ఇంటిగ్రేటెడ్ వెజిటెబుల్ మార్కెట్ నిండిపోయింది. పార్టీ రంగులతో తయారు చేసిన బెలూన్లను పార్టీ నాయకులు గాల్లోకి వదిలారు. రంగురంగుల పేపర్లు, పువ్వులను ఆకాశం నుంచి కురిపిస్తూ మంత్రి బుగ్గన కోసం ఏర్పాటు చేసిన డ్రోన్ తో గాంధీ సర్కిల్ లో సందడి వాతావరణం నెలకొంది.

**ఎవరికి ష్యూరిటీ? దేనికి గ్యారంటీ? చంద్రబాబూ?**

డోన్ పట్టణంలోని స్థానిక ఆర్డీవో కార్యాలయంలో నామినేషన్ వేసిన అనంతరం మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ తన క్యాంప్ ఆఫీస్ నుంచి భారీ ర్యాలీగా బయలుదేరారు. తారకరామనగర్, ఇందిరానగర్, కంబాలపాడు సర్కిల్, పోలీస్ స్టేషన్ , పాత బస్టాండ్ ప్రాంతాల మీదుగా గాంధీ సర్కిల్ చేరుకున్నారు. అనంతరం నిర్వహించిన భారీ బహిరంగ సభలో టీడీపీ అధినేత చంద్రబాబుపై మండిపడ్డారు. డోన్ లో టీడీపీ అభ్యర్థిని ప్రకటించి రెండు సార్లు మాట తప్పి మరొకరికి అవకాశమిచ్చిన చంద్రబాబు ఏ విధంగా గ్యారంటీ, దేనికి ష్యూరిటీయో చెప్పాలని మంత్రి బుగ్గన వెల్లడించారు.మాట తప్పిన వారికి, ఇచ్చిన మాటకు కట్టుబడే వారికి మధ్యన ఎన్నికలు జరుగుతున్నాయన్నారు. ఆడపిల్లలకు పుట్టగానే రూ.25వేలు, మహిళలకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లు, విద్యార్థులకు బస్ పాసులిస్తామని చంద్రబాబు మోసం చేశారన్నారు. 75 ఏళ్ల వయసున్న చంద్రబాబు 25 ఏళ్ల యువతీయువకుల భవిష్యత్ ను ఎలా నిర్మిస్తారో చెప్పాలన్నారు. కానీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మాట కోసం నిలబడే మనిషన్నారు. 2014 లో వైఎస్ జగన్ తనను నమ్మి మొట్ట మొదటి అభ్యర్థిగా డోన్ లో ప్రకటించిన విషయాన్ని ప్రస్తావించారు. ఎంత మంది వచ్చి ముఖ్యమంత్రిపై ఒత్తిడి తెచ్చి మార్చుమన్నా మాట మీద నిలబడిన వ్యక్తి వైఎస్ జగన్ అన్నారు.

**'కోట్ల'ఆత్మ క్షోభించేలా కుటుంబ సభ్యుల చేష్టలు..**



స్వర్గీయ కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఆత్మ క్షోభించేలా డోన్ టీడీపీ అభ్యర్థి సూర్యప్రకాశ్ రెడ్డి మాటలు, చేతలు ఉంటున్నాయని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ విమర్శించారు. డోన్ విపక్షాలకు అభివృద్ధి చూపిస్తాం రమ్మని తాను కోట్లకు సవాల్ విసిరి వారమైనా కనీస స్పందన లేదని మంత్రి బుగ్గన మరోసారి వెల్లడించారు. గోరుకల్లు రిజర్వాయర్ నుంచి డోన్ నియోజకవర్గానికి భవిష్యత్ లో తాగునీటి కొరత లేకుండా వాటర్ గ్రిడ్ ఏర్పాటు చేయడం అభివృద్ధి కాదా అని ఆయన ప్రశ్నించారు. 36 చెరువులకు నీరు నింపడం, 100 పడకల ఆస్పత్రి నిర్మాణం, బీసీ, ఎస్సీలకు ప్రత్యేక పాఠశాలల ఏర్పాటు, కేంద్రీయ విద్యాలయం, ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ మార్కెట్, మున్సిపల్ ఆఫీస్, ఐటీడీఆర్ ప్రాజెక్టులు అభివృద్ధి కాదా? అన్నారు. చంపినవారిని పక్కన పెట్టుకుని తిరిగే మీకు అభివృద్ధి గురించి ఏం తెలుస్తుంది? అన్నారు. నాడు మీరు ప్రజల కోసం కలిసుంటే 100కు పైగా మహిళలు తమ భర్తలను కోల్పోయేవారా? అన్నారు. అభివృద్ధి గురించి తెలిసిన వారైతే కోట్ల స్వగ్రామానికి రోడ్డెందుకు వేయలేకపోయారు? ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. రైల్వే కేంద్ర మంత్రిగా కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి చేసిన పని చెప్పుకోవడానికి ఒక్కటైనా ఉందా? చెప్పాలన్నారు. కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి నిజంగా భోగీల ఫ్యాక్టరీ తెచ్చి ఉంటే రాజకీయాల నుంచి వైదొలుగుతా అని నాడు కేఈ ప్రకటించిన మాట వాస్తవం కాదా అన్నారు. సబ్ కోర్టును డోన్ లో ఎందుకు కట్టలేకపోయారో చెప్పాలన్నారు. రూ.23 కోట్లతో మా ప్రభుత్వ హయాంలో సబ్ కోర్టును నిర్మిస్తున్నామన్నారు. రూ.50 లక్షలతో కట్టించాలనుకున్న పాఠశాల భవనాన్ని నాడు ఇద్దరు 'కేకేలు' అనుమతుల పేరుతో ఆపింది నిజం కాదా అంటూ మండిపడ్డారు. గత టీడీపీ హయాంలో నాయీ బ్రాహ్మణుల స్థలాలను ఆక్రమించుకున్నారు, ప్రతి పనికి కప్పం వసూలు చేసిన జ్ఞాపకాలను డోన్ ప్రజలు నేటికీ మరవలేదన్నారు. బియ్యం, పప్పు కూడా దోచుకున్నారన్నారు. మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ.. బేతంచెర్ల పర్యటనలో మళ్లీ సారా కాసుకోండి, మైనింగ్ లో దోచుకోండని చెప్పడం దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. ఇదేనా మీరు చేయబోయే అభివృద్ధి? పెట్టబోయే పరిశ్రమలివేనా అని సూటిగా ప్రశ్నించారు.రారా..రారా..రాకపోతే కాళ్లు విరగ్గొడతారా అంటూ తెలుగుదేశం పార్టీలోకి బెదిరించి ఆహ్వానిస్తున్నదెవరని ప్రశ్నించారు.

**ఇది మా ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి..**

మూడు నాలుగు దశాబ్దాల నుంచి గత ప్రభుత్వాలు పట్టించుకోని గాజులదిన్నె ప్రాజెక్టు ద్వారా మా ప్రభుత్వం 3 టీఎంసీలు ప్రత్యేకంగా కేటాయింపులు చేసిందన్నారు. 4,5 టీఎంసీల సామర్థ్యాన్ని పెంచినట్లు స్పష్టం చేశారు. కోడుమూరు మండలానికి కూడా మా ప్రభుత్వమే నీరిచ్చిందని మంత్రి వెల్లడించారు. కంబగిరి, గుండాల, మద్దిలేటి స్వామి ఆలయాభివృద్ధి చూసి మాట్లాడాలని వినయంగా కోరుతున్నట్లు చెప్పారు. జగన్నాథ గట్టుమీద ఎస్టీబీసీ కళాశాల ఏర్పాటు చేశామన్నారు. న్యాయ విశ్వవిద్యాలయం నిర్మిస్తున్నామన్నారు. కోవిడ్ వలన కావాల్సినంత న్యాయం కార్యకర్తలకు జరగలేదు..మరోసారి మన ప్రభుత్వంలో కార్యకర్తలను రాజును చేస్తామన్నారు. వివేకం కలిగిన డోన్ ప్రజలు..రాష్ట్ర చరిత్రలో ఊహించని మెజారిటీతో గెలిపిస్తారని నమ్ముతున్నానంటూ మంత్రి బుగ్గన తన ప్రసంగాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో మీట్ కార్పొరేషన్ ఛైర్మన్ శ్రీరాములు, బేతంచెర్ల, డోన్ మున్సిపల్ ఛైర్మన్లు చలంరెడ్డి, సప్తశైల రాజేష్, ఎంపీపీ రేగటి రాజశేఖర్ రెడ్డి, 32వ వార్డ్ ఇంచార్జ్ కౌలుపల్లి వెంగళరెడ్డి, ప్యాపిలి మండలం మెట్టు వెంకటేశ్వర్ రెడ్డి, ఉప సర్పంచ్ భువనేశ్వర్ రెడ్డి, పోతుదొడ్డి కృష్ణమూర్తి,మద్దిలేటి స్వామి ఆలయ ఛైర్మన్ రామచంద్రుడు, బేతంచెర్ల వైసీపీ నాయకులు బాబుల్ రెడ్డి, డోన్ వైసీపీ నేత మల్లెంపల్లి రామచంద్రుడు,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువనాయకులు అర్జున్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మీ ఐదేళ్ల భవిష్యత్తు కోసం టిడిపిని గెలిపించండి

- వైసీపీని వీడి టీడీపీలో చేరిన వివిధ వార్డుల నాయకులు, కార్యకర్తలు
- కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన టి.జి భరత్

**కర్నూలు, ఏప్రిల్ 22 (పీపుల్స్ మోటివేషన్):-**





ఐదేళ్ల భవిష్యత్తు కోసం రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టి.జి భరత్ అన్నారు. మౌర్య ఇన్‌లోని ఆయన కార్యాలయంలో వివిధ వార్డులకు చెందిన నాయకులు, కార్యకర్తలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. టి.జి భరత్ వీరందరికీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా టి.జి భరత్ మాట్లాడుతూ ఈ ఐదేళ్ల పాలనలో అన్ని ధరలు పెరిగిపోయి ప్రజలు జీవనం సాగించలేని పరిస్థితి వచ్చేసిందన్నారు. కరెంట్ చార్జీలు, మున్సిపాలిటీ పన్నులు, నిత్యవసర సరుకుల ధరల భారం ప్రజలు భరించలేకపోతున్నారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం వస్తే ప్రజలపై భారాలు పడకుండా నియంత్రిస్తామని చెప్పారు. ఇక కర్నూల్ ప్రజలకు సేవ చేయాలన్న ఉద్దేశంతోనే తాను రాజకీయాల్లోకి వచ్చానన్నారు.. కులం, మతం పేరు చెప్పి ఓట్లు అడిగేవారిని నమ్మొద్దని ప్రజలకు వివరించాలని ఆయన నాయకులకు సూచించారు. గత ఎన్నికల్లో చేసిన పొరపాట్లు మళ్లీ చేయొద్దన్నారు. బీజేపీతో పొత్తులో ఉన్నందుకు టిడిపికి ఓటు వేయొద్దని ముస్లింల ఓట్లు పొందేందుకు వైసీపీ నేతలు అసత్యాలు ప్రచారం చేస్తున్నట్లు ఆయన మండిపడ్డారు. అయితే బీజేపీతో టిడిపి కలిసి ఉన్నప్పుడు ముస్లింలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందాయని.. వైసీపీ ప్రభుత్వంలోనే ముస్లింల పథకాలు తీసివేశారని తెలిపారు. తనను గెలిపిస్తే కర్నూలుకు పరిశ్రమలు తీసుకొచ్చి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. నగరం రూపురేఖలు మారుస్తానని చెప్పారు. ఎంపీ, ఎమ్మెల్యే రెండు ఓట్లు తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు వేయాలని ఆయన కోరారు. వైసీపీని వీడి టిడిపిలో చేరిన వారిలో 23వ వార్డు నుండి మద్దిలేటి, నరసింహులు, గోపాల్, పెద్ద గోపాల్, లక్ష్మన్న, సాయి కుమార్, భరత్, 47వ వార్డు ధర్మపేటకు చెందిన తిమ్మప్ప, సల్మాన్, లక్ష్మన్న, 6వ వార్డు గడ్డాకు చెందిన గౌస్ పీర్, మోయిన్, విజయ్, అబ్దుల్లా, 12వ వార్డు బాపూజీ నగర్‌కు చెందిన అభినయ్ కుమార్, మెహబూబ్, ఉపేంద్ర, జలీల్, ఖాసీం, తదితరులు ఉన్నారు.

# జీవనధారం కోల్పోయిన బాధితురాలిని పరామర్శించిన గౌరు చరితా రెడ్డి





**గడివేముల/ నంద్యాల, ఏప్రిల్ 22 (పీపుల్స్ మోటివేషన్):-**

గడివేముల మండలం తిరుపాడు గ్రామంలో హుస్సేన్ బీ హొటల్ పెట్టుకొని జీవనం సాగిస్తున్నారు. నిన్న అకాల వర్షం సుడి గాలి రావడం తో హొటల్ కుప్ప కూలడంతో జీవనాధారం కోల్పోయిన బాధితురాలిని పరామర్శించి స్థానిక ఎమ్మార్వో తో ప్రభుత్వం పట్ల వచ్చే నష్ట పరిహారం అందచేయాలని తెలిపిన పాణ్య%శీ% మాజీ ఎమ్మెల్యే పాణ్య%శీ% టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గౌరు చరిత రెడ్డి. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దేశం సత్యనారాయణ రెడ్డి గారు, తిరుపాడు గ్రామ నాయకులు గిరిబాబు యుగంధర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా నంద్యాల టీడీపీ ఎంపీ అభ్యర్థి డాక్టర్.బైరెడ్డి శబరి నామినేషన్ దాఖలు





**నంద్యాల, ఏప్రిల్ 22 (పీపుల్స్ మోటివేషన్):-**

సోమవారం నంద్యాల జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీనివాసులు వద్ద నంద్యాల తెలుగుదేశం పార్టీ లోక్ సభ అభ్యర్థిగా డాక్టర్.బైరెడ్డి శబరి నామినేషన్ దాఖలు చేశారు. జిల్లా నలుమూలల నుంచి టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు వేలాదిగా తరలివచ్చి కలెక్టరేట్ కు చేరుకున్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అభ్యర్థితో పాటు మరో నాలుగురికి లోపలికి అవకాశం కల్పించడంతో శబరి తండ్రి మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి, చిన్నాన బైరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, ఎన్ఎండి ఖుద్దుస్, లాయర్ మనోహర్ రెడ్డిలు వెళ్లి నామినేషన్ పత్రాలు జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీనివాసులుకు అందజేశారు. అనంతరం జరిగిన ప్రచార సభలో డాక్టర్.బైరెడ్డి శబరి మాట్లాడుతూ నంద్యాల ఎంపీ గా నన్ను గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉంటూ జిల్లా అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. శబరి భర్త శివ చరణ్ రెడ్డి, కుటుంబ సభ్యులు, అభిమానులు నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభ బిజినపల్లి కేంద్రం

- **ముఖ్యఅతిథిగా యనమల రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి**
- **పెబ్బేరు పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపు**
- **టౌన్ అధ్యక్షులు కార్పాకుల వెంకట రాములు**

**పెబ్బేరు, ఏప్రిల్ 22 (పీపుల్స్ మోటివేషన్):-**



ఈరోజు,పార్లమెంటు ఎలక్షన్‌లో భాగంగా నాగర్ కర్నూల్ పార్లమెంటు స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా డాక్టర్ మల్లు రవి నామినేషన్ వేయడం జరుగుతుంది. ఈ నామినేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర పిసిసి అధ్యక్షులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి, వస్తున్నారు అదేవిధంగా, నామినేషన్ కార్యక్రమం అనంతరం బిజినపల్లి మండల కేంద్రంలో సాయంకాలం 3:00 గంటలకు భారీ బహిరంగ సభను ఏర్పాటు చేయడం జరిగింది ఇట్టి నామినేషన్ కార్యక్రమానికి, భారీ బహిరంగ సభను విజయవంతం చేయడం కోసం పెబ్బేరు పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి, టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారుపాకుల వెంకట్ రాములు యాదవ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# సుప్రీం కోర్టు అసాధారణ నిర్ణయం

- **అత్యాచార బాలిక గర్భ విచ్ఛిత్తికి అనుమతి**

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 22 (పీపుల్స్ మోటివేషన్) :**

అత్యాచారానికి గురై గర్భం దాల్చిన ఓ 14 ఏళ్ల బాలికకు సుప్రీంకోర్టు ఊరట కల్పించింది. దాదాపు 30 వారాల ఆమె గర్భాన్ని వైద్యపరంగా విచ్ఛిత్తి చేసుకునేందుకు అనుమతించింది. దీనిని 'అసాధారణ' కేసుగా పరిగణించిన అత్యున్నత న్యాయస్థానం.. విస్తృత అధికారాలను ఉపయోగించుకుని తీర్పు వెలువరించింది. మహారాష్ట్రకు చెందిన 14 ఏళ్ల బాలిక లైంగిక దాడికి గురై గర్భం దాల్చింది. కాస్త ఆలస్యంగా ఈ విషయం తెలుసుకున్న ఆమె తల్లి బాంబే హైకోర్టును ఆశ్రయించింది. తన కుమార్తె 28 వారాల గర్భాన్ని తొలగించేందుకు అనుమతించాలని ఈ నెల ఆరంభంలో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం గర్భవిచ్ఛిత్తికి నిరాకరించింది. ప్రస్తుతం ఆమె ప్రెగ్నెన్సీ చివరి త్రైమాసికంలో ఉందని.. ఇప్పుడు విచ్ఛిత్తి చేస్తే పూర్తిగా రూపుదిద్దుకున్న పిండస్థ శిశువు జన్మించే అవకాశముందని అభిప్రాయపడింది. ఈ మేరకు బాలిక తల్లి పిటిషన్‌ను ఏప్రిల్ 4వ తేదీన కొట్టేసింది. ఈ తీర్పుపై బాధితురాలి తల్లి సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీనిపై గతవారం విచారణ జరిపిన న్యాయస్థానం.. ముంబయిలోని సియాన్ ఆసుపత్రి మెడికల్ బోర్డును నివేదిక కోరింది. గర్భవిచ్ఛిత్తిపై తీసుకునే నిర్ణయం వల్ల బాలిక శారీరక, మానసిక పరిస్థితి ఎలా ఉండనుందో చెప్పాలని సూచించింది. దీనిపై మెడికల్ బోర్డు న్యాయస్థానానికి నివేదిక సమర్పించింది. 'ఈ సమయంలో గర్భవిచ్ఛిత్తితో కొంత ప్రమాదం ఉన్నప్పటికీ.. కాన్పు తర్వాత ఎదురయ్యే ముప్పుతో పోలిస్తే ఇది ఎక్కువ కాదు. ఈ గర్భాన్ని కొనసాగించ డం వల్ల బాలికపై శారీరకంగా, మానసికంగా ప్రతికూల ప్రభావం పడుతుంది' అని ఆ నివేదికలో పేర్కొంది. దీన్ని పరిశీలించిన భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం బాలిక 30 వారాల గర్భవిచ్ఛిత్తికి అనుమతినిచ్చింది. ఈ కేసులో బాధితురాలికి సంపూర్ణ న్యాయం అందించేందుకు రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 కింద ఉన్న విస్తృత అధికారాలతో ఈ తీర్పు వెలువరిస్తున్నట్లు తెలిపింది. ఆ బాలికకు తక్షణమే వైద్య పరంగా గర్భవిచ్ఛిత్తి చేయాలని సియాన్ ఆసుపత్రి డీన్ ఆదేశించింది.సాధారణంగా మెడికల్ టర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ చట్టం ప్రకారం.. వివాహిత మహిళలు, ప్రత్యేక అవసరాలున్నవారు, అత్యాచారా బాధితులు 24 వారాల వరకు తమ గర్భాన్ని వైద్యుల సూచనల మేరకు విచ్ఛిత్తి చేసుకునేందుకు అనుమతి ఉంది. ఆ సమయం దాటితే న్యాయస్థానం అనుమతి తప్పనిసరి.

## యువ మోర్చా కన్వీనర్‌గా విగ్నేష్ గౌడ్



**నర్సంపేట, ఏప్రిల్ 22 (పీపుల్స్ మోటివేషన్):-**

భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర అధ్యక్షులు సేవెళ్ల మహేందర్ అసెంబ్లీ వారిగా ఇన్చార్జిలను నియమించడం జరుగగా ఇందులో భాగంగా నర్సంపేట అసెంబ్లీ యువ మోర్చా కన్వీనర్ గా కొంకీసా విగ్నేష్ గౌడ్ ని నియమించడం జరిగింది,ఈ నియామకాన్ని తక్షణమే అమలుచేయడం జరిగింది అని ఈ నియామకానికి సహకరించిన వరంగల్ జిల్లా అధ్యక్షులు గంటా రవి కుమార్ నర్సంపేట నియోజకవర్గ యువ నాయకులు డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ వరంగల్ జిల్లా యువ మోర్చా అధ్యక్షులు భరత్ వీర్ చక్ర నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నరసింహ రాములు వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు కంభంపాటి పుల్లారావు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ పార్టీ నన్ను గుర్తించి ఈ పదవి ఇచ్చినందుకు పార్టీకి నేను రుణపడి ఉంటాను అని విగ్నేష అన్నారు.

## సీతారాం నామినేషన్‌కి తరలిన నర్సంపేట శ్రేణులు




**నర్సంపేట, ఏప్రిల్ 22 (పీపుల్స్ మోటివేషన్):-**

శనివారం నర్సంపేట నియోజకవర్గం నుండి బీజేపీ నాయకులు మహబూబాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి ప్రొ.సీతారాం నాయక్ నామినేషన్ ర్యాలీ సందర్భంగా ఖానాపురంలోని ఆంజనేయస్వామి విగ్రహం దగ్గర కొబ్బరికాయ కొట్టి బయలు దేరారు ,ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు డా.గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కాంటెస్టెడ్ అభ్యర్థి కభంపాటి పుల్లారావు, నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నర్సింహరాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్, పార్లమెంట్ కోకన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి, నియోజవర్గ యువమోర్చా కన్వీనర్ కొంకీసా విగ్నేష్ గౌడ్, నియోజవర్గ సోషల్ మీడియా కన్వీనర్ కోమండ్ల సప్తగిరి,ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, పట్టణ కౌన్సిలర్లు, మండల నాయకులు, సీనియర్ నాయకులు, మోర్చల నాయకులు, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, శక్తి కేంద్ర ఇంఛార్జులు, బూత్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల తల్లిదండ్రులు అండగా నిలవాలి

**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 22 (పీపుల్స్ మోటివేషన్) :**

నేడు వచ్చినటువంటి పదవ తరగతి ఫలితాల్లో ఫెయిల్ అయిన విద్యార్థులకు తల్లిదండ్రులు అండగా నిలవాలని సమాజ సేవా సమిత రాష్ట్ర అధ్యక్షుడు వాండ్రాసి పెంచలయ్య పేర్కొన్నారు. సోమవారం ఆయన శ్రీకాళహస్తిలో విలేకరులతో మాట్లాడుతూ మార్కులు ర్యాంకులు జీవితం కాదని, ఈ సమయంలో విద్యార్థులకు తల్లిదండ్రులు ధైర్యం చెప్పాలని, లేదంటే విద్యార్థులు డిప్రెషన్ కు గురై ఆత్మహత్య చేసుకునే ఆలోచనతో ఉంటారని ప్రతి తల్లిదండ్రులు కూడా ఇది గమనించాలని ఆయన విజ్ఞప్తి చేశారు, పసి హృదయాల్లో ధైర్యం నింపాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే, నీతోటి విద్యార్థులకు అన్ని మార్కులు వచ్చాయి ఎన్ని మార్కులు వచ్చాయి ఆయన తల్లిదండ్రులను కోరారు.

## జగన్ ఐదేళ్ల వైఫల్యాలే మా ప్రచారాస్త్రాలు

**విజయవాడ తూర్పులో నామినేషన్ వేసిన గద్దె**

**విజయవాడ, ఏప్రిల్ 22 (పీపుల్స్ మోటివేషన్) :**

ఏపీలో నామినేషన్ల పర్వం కొనసాగుతోంది. ఈనెల 18 నుంచి నామినేషన్ల స్వీకరణ పక్రియ మొదలవగా.. ఇప్పటికే పలువురు అభ్యర్థులు తమ నియోజకవర్గాల్లో నామినేషన్లు దాఖలు చేశారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు లోకేష్, బాలయ్య , ఏపీ బీజేపీ చీఫ్ పురందేశ్వరి ఇలా ప్రముఖులు సహా అనేక మంది నామినేషన్లు వేసేశారు. సోమవారం తూర్పు నియోజకవర్గం టీడీపీ అభ్యర్థిగా గా గద్దె రామ్మోహన్ నామినేషన్ దాఖలు చేయనున్నారు. నామినేషన్ కోసం పటమట లంక నుంచి వేలాది మంది అభిమానులు, కార్యకర్తలు తరలివచ్చారు. భారీ ర్యాలీగా వెళ్లి గ్దదె రామ్మోహన్ నామినేషన్ వేయనున్నారు. ఇప్పటికే పటమట లంక నుంచి భారీ ర్యాలీ మొదలైంది. ఈ సందర్భంగా గ్దదె రామ్మోహన్ మాట్లాడుతూ.. తూర్పు నియోజకవర్గంలో మూడో సారి టీడీపీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. టీడీపీ కార్యకర్తలు, ప్రజల ఆదరాభిమానంతో హ్యాట్రిక్ విజయం సాధిస్తామన్నారు. కొంతమంది నాయకులు తమ వల్లే అభివృద్ధి జరిగిందంటూ జబ్బలు చరుచుకుంటు న్నారని.. ఎవరేం చేశారో ప్రజలకు తెలుసన్నారు. అబద్దాలు ప్రచారం చేసేవారికి ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. గడిచిన ఐదేళ్లల్లో ప్రభుత్వ వైఫల్యాలను ప్రచార అస్త్రాలుగా చేసుకుంటామన్నారు. జగన్ చేసిన మోసాలనును అంశాల వారీగా ప్రజలకు వివరిస్తామని తెలిపారు. జనసేన, బీజేపీ మద్దతుతో 50వేల మెజారిటీ సాధిస్తాననే నమ్మకం ఉందని గద్దె రామ్మోహన్ ధీమా వ్యక్తం చేశారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# తండ్రి కోసం తనయుడు ప్రచారం



నంద్యాల, ఏప్రిల్ 22 (పీపుల్స్ మోటివేషన్):

నంద్యాల పట్టణంలోని కాంతి నగర్ లో తండ్రి కోసం తనయుడు ఎన్ఎండి ఫాజల్ సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ పాల్గొన్నారు. తదనంతరం అధినేత చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలపై ఇంటింటికి తిరిగి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఫరూక్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర మొత్తంలో టిడిపి జెండా ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

# ప్రజాభిమానం నడుమ అఖిలమ్మ నామినేషన్

- నామినేషన్‌కు తరలివచ్చిన ప్రభంజనం
- స్వచ్ఛందంగా తరలివచ్చి అఖిలమ్మకు అండగా నిలిచిన జనం





శిరివెళ్ల, ఏప్రిల్ 22 (పీపుల్స్ మోటివేషన్):-

ఆళ్లగడ్డ అసెంబ్లీ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమా అఖిలప్రియ భారీ జన సందోహం మధ్య సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. రాజకీయ పరిశీలకులకు నిఘా వర్గాలకు నాయకుల ఊహలకు అందని విధంగా జనం నామినేషన్ కార్యక్రమంలో హాజరుకావడం జరిగిందని తెలుగు తమ్ముళ్లు పేర్కొన్నారు. శిరివెళ్ల నుండి అధికమంది యువకులు ఉత్సాహవంతులు మహిళలు స్వచ్ఛందంగా తరలిరావడం జరిగిందని అఖిలమ్మకు మద్దతుగా నిలిచారని నామినేషన్ కార్యక్రమం విజయోత్సవ యాత్రల సాగిందని చెప్పారు. నిప్పులు కక్కే ఎండ సెగలను సైతం తెలుగు తమ్ముళ్లు లెక్కచేయకుండా టిడిపి జనసేన ఉమ్మడి అభ్యర్థి అయినటువంటి భూమా అఖిల ప్రియకి మద్దతుగా నిలిచారు. ఆళ్లగడ్డ ప్రధాన రహదారి కిక్కిరిసిపోయేలా తెలుగు తమ్ముళ్లు కదం తొక్కడంతో పచ్చ కండువాలు పచ్చ జెండాలు రెపరెపలాడుతూ అభిమానులు కార్యకర్తల ఆనందోత్సవాల మధ్య టిడిపి అభ్యర్థి భూమా అఖిల ప్రియ, భూమా విఖ్యాత్, భూమా భార్గవ్ అభిమానులకు అభివాదం చేస్తూ నామినేషన్ కార్యక్రమం కొనసాగింది. ఆయా గ్రామాలలోని తెలుగుదేశం పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకుల ఆధ్వర్యంలో మండు వేసవి లెక్కచేయకుండా స్వచ్ఛందంగా తరలి రావడంతో ఆళ్లగడ్డ పసుపు జన సందోహంగా మారింది. జనసేన పార్టీ నేత ఇరిగెల రామ్ పుల్లారెడ్డి, అఖిలమ్మ వాహనంపై ఉంటూ మద్దతు తెలపడంతో ఇరిగేల జనసేన టిడిపి నాయకులలో ఆన్న సందిగ్ధం సంపూర్ణంగా తొలగిపోయిందని తెలుగు తమ్ముళ్లు స్పష్టం చేశారు. టిడిపి అభ్యర్థి భూమా అఖిలప్రియ నామినేషన్ కార్యక్రమానికి అంచనాలకు మించి జనం హాజరు కావడంతో తెలుగుదేశం పార్టీ వర్గాలు నూతన ఉత్సాహంతో ముందుకెళ్తున్నారు.

# అభివృద్ధి, సంక్షేమ పథకాలకై జగనన్న మళ్లీ సీఎం కావాలి

- వైసీపీ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ
- విశాఖలో బొత్స ఝాన్సీ లక్ష్మి నామినేషన్ దాఖలు

విశాఖ,ఏప్రిల్22(ఆర్ఎన్ఎ):

విశాఖ లోక్‌సభ ఎన్నికల్లో వైసీపీ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ ప్రచారంలో దూసుకుపోతున్నారు. ప్రతీ నియోజకవర్గాన్ని టచ్ చేస్తూ.. ప్రతీ ఇంటికి వెళుతున్నారు. ప్రజలందరినీ ఆప్యాయంగా పలకరిస్తున్నారు. నేనున్నానంటూ హామీ ఇస్తున్నారు. ఈ క్రమంలో.. అవంతి శ్రీనివాస్ తరుఫున బొత్స ఝాన్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మళ్లీ ముఖ్యమంత్రిగా జగనన్న రావాలి.. జగనన్న కావాలన్నారు. సంక్షేమ పథకాలు ప్రతీ ఇంటికి అందాలంటే.. అభివృద్ధి ప్రతి ప్రాంతంలో జరగాలంటే జగన్ ముఖ్యమంత్రి కావాలన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబుపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఎన్నికలు రాకముందే వాలంటీర్లను తీసేశాడని దుయ్యబట్టారు. చంద్రబాబు, కూటమిని బంగాళాఖాతంలో కలపవల్సిన సమయం వచ్చిందని తెలిపారు. అందరం సమాయత్తమై అలాంటి మాటలను నమ్మవద్దని సూచించారు. ఎన్నికల వేళ వారు చెప్పే మాటలను అసలు నమ్మవద్దని అన్నారు. ఆయన అధికారంలో ఉన్నప్పుడు ఒక్కటైనా మంచి పని చేశారా అని ప్రశ్నించారు. రైతులకు రుణమాఫీ, ఉచిత కరెంట్, ఆడపిల్ల పుడితే లక్ష రూపాయలు ఇలాంటి రకరకాల మాయమాటలు చెప్పారని తెలిపారు. అలాంటి వారికి బుద్ధి చెప్పాలని కోరారు.నిరంతరం మీకు అండగా ఉంటున్న అవంతి శ్రీనివాస్ కు ఈ ఎన్నికల్లో ఓటెయ్యాలని బొత్స ఝాన్సీ కోరారు. ఎప్పుడూ అండగా ఉంటూ, మీకు ఆపదలో ఉన్నప్పుడు ఆదుకుంటారని తెలిపారు. అలాగే ఈ ఎన్నికల్లో తనను కూడా ఆశీర్వదించాలని కోరారు. ముఖ్యమంత్రిగా జగన్ ను గెలిపించాలని.. విశాఖను పరిపాలనా రాజధానిగా చేయడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఈ ఎన్నికల్లో తమ అమూల్యమైన ఓటును ఫ్యాను గుర్తుకు బొత్స ఝాన్సీ కోరారు. విశాఖ వైసీపీ ఎంపీ అభ్యర్థిగా బొత్స ఝాన్సీ లక్ష్మి నామినేషన్ వేశారు. మంత్రి బొత్స సత్యనారాయణ, వైవీ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించిన బస్సు యాత్రకు విశేషమైన స్పందన లభించిందన్నారు. యాత్రకు లక్షలాది మంది స్వచ్ఛందంగా హాజరయ్యారని తెలిపారు. బస్సు యాత్రపై కొన్ని పత్రికలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఆరోపించారు. పాదయాత్రకు ఏ విధంగా స్పందన లభించిందో దాన్ని మించి బస్సు యాత్రకు స్పందన లభిస్తోందని వెల్లడించారు. సీఎం జగన్ ను ప్రజలు నమ్మి యాత్రకు తరలివస్తున్నారని తెలిపారు. సీఎం జగన్ పాలనలో పేదరికం తగ్గిందన్నారు. ప్రజల గుండెల్లో జగన్ కొలువై ఉన్నారని కొనియాడారు. బస్సు యాత్ర ద్వారా కూటమికి విశాఖలో బలము లేదన్న విషయం తేలిపోయిందని స్పష్టం చేశారు. ఎన్నికలు అయిన తర్వాత సీఎం జగన్ ఇక్కడే ప్రమాణస్వీకారం చేస్తారని వెల్లడించారు. అనంతరం వైవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. సీఎం జగన్ మీద అభిమానంతో విశాఖలో నిన్న జరిగిన సిద్ధం బస్సు యాత్రకు లక్షలాది మంది ప్రజలు తరలి వచ్చారన్నారు. మా బలం ఓట్లు రూపంలో చూపిస్తామని తెలిపారు. గెలిచిన తర్వాత విశాఖలో ఘనంగా సంబరాలు చేసుకుంటామని చెప్పారు. బొత్స ఝాన్సీ మాట్లాడుతూ.. సీఎం బస్సు యాత్రకు అపూర్వ ఆదరణ లభించిందన్నారు. ప్రజలకు సీఎం జగన్ ఒక భరోసా కల్పించారన్నారు. మళ్లీ జగనన్నే ముఖ్య మంత్రి అవుతతారని ఆకాంక్షించారు. విశాఖను పరిపాలన రాజధానిగా మార్చబోతున్నామని తెలిపారు. అభివృద్ధి జరగాలంటే జగనన్నకు ప్రజలు ఓట్లు వేయాలని పిలుపునిచ్చారు.

# కర్నూలు పార్లమెంట్ టిడిపి అభ్యర్థిగా రెండో దఫా నామినేషన్ దాఖలు చేసిన బస్తిపాటి నాగరాజు





- జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సృజనకు రెండు, మూడవ సెట్ల నామినేషన్ పత్రాలను అందజేసిన నాగరాజు
- రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం తథ్యం
- 130 సార్లు బట్టన్ నొక్కాను అని చెప్పుకుంటున్న జగన్ ను, ఒక్కసారి సైక్కిల్ బట్టన్ పై నొక్కి ఇంటికి పంపాలి.. బస్తిపాటి నాగరాజు

కర్నూలు, ఏప్రిల్ 22 (పీపుల్స్ మోటివేషన్) :

రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం తథ్యమని కర్నూలు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి బస్తిపాటి నాగరాజు అన్నారు..కర్నూలు పార్లమెంట్ టిడిపి అభ్యర్థిగా రెండో దఫా నామినేషన్ దాఖలు చేశారు..కలెక్టర్ట్ లోని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సృజనకు రెండు, మూడు సెట్ల నామినేషన్ పత్రాలను సమర్పించారు.. ఈ సంధర్భంగా నాగరాజు మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో ఎప్పుడు లేని విధంగా ఈ సారి పార్లమెంట్ స్థానంతో పాట్ 7 అసెంబ్లీ స్థానాలను భారీ మెజార్టీ తో గెలవబోతున్నామని తెలిపారు.. రాక్షస పాలన సాగిస్తున్న జగన్ కు మరో అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని రావనకాష్టం చేస్తాడని ఆరోపించారు..జగన్ ప్రభుత్వాన్ని గద్దె దింపాల్సిన అవసరం ఎంతైనా ఉందని.. ప్రతి సారి 130 సార్లు బట్టన్ నొక్కాను అని చెబుతున్న జగన్ కు .. ఎన్నికల్లో అందరూ ఒక్కసారి సైకిల్ బట్టన్ నొక్కి జగన్ ని ఇంటికి పంపాలన్నారు.. సొంత కుటుంబాన్ని పాలించలేని జగన్ కు రాష్ట్రాన్ని పాలించే అర్హత లేదని ఆరోపించారు.. సొంత చెల్లెలు తన అన్నకు ఓటు వెయ్యొద్దని ప్రచారం చేస్తుండటం జగన్ అరాచక పాలనకు నిదర్శనమని విమర్శించారు.. ఇక కర్నూలు పార్లమెంట్ పరిధిలోని ఎంపీ తో పాటు 7 ఎం.ఎల్.ఏ స్థానాలను గెలిపిస్తే అభివృద్ధి ని పరుగులు పెట్టిస్తామని నాగరాజు.తెలిపారు.. అంతకు ముందు జిల్లాటిడిపి కార్యాలయం నుంచి కలెక్టర్ ఆఫీస్ వరకు నిర్వహించిన. భారీ ర్యాలీ కార్యక్రమంలో జిల్లా టీడీపీ అధ్యక్షుడు తిక్కారెడ్డి, ఎమ్మెల్సీ బీ.టి నాయుడు, కర్నూలు , పత్తికొండ టిడిపి అసెంబ్లీ అభ్యర్థులు టీ.జి భరత్, కే.ఈ శ్యామ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లుతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పదవ తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ప్రతిభ - యుటిఎఫ్

ప్యాపిలి, ఏప్రిల్ 22 (పీపుల్స్ మోటివేషన్):-

2024 మార్చి నెలలో జరిగిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాలలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఉన్నత ప్రతిభ కనపరచారని వారికి ఈ సందర్భంగా అభినందనలు తెలియ చేస్తున్నట్లు యుటిఎఫ్ నంద్యాల జిల్లా సహాధ్యక్షులు శాంతి ప్రియ,జిల్లా కార్యదర్శి నరసింహారెడ్డి, సీనియర్ నాయకులు అబ్దుల్ లతీఫ్, మండల అధ్యక్షులు కృష్ణా నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.మండలంలోని పి ఆర్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని అమృతకి 567 మార్కులు,ప్యాపిలి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని రియాశ్రీ 564 మార్కులు,అదే పాఠశాలకి చెందిన అఖిల 562 మార్కులు,మీనా కుమారి 555 మార్కులు సాధించారని తెలిపారు.మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులలో 550 మార్కులకు పైగా 5 మంది విద్యార్థులు సాధించారని అదేవిధంగా 500 మార్కులకు పైబడి ఎక్కువ సంఖ్యలోనే సాధించినట్లు తెలియచేశారు.ఇందుకు సహకరించిన అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు,ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు ప్రతి ఒక్కరికీ యుటిఎఫ్ పక్షాన శుభాకాంక్షలు తెలియజేశారు.

తెలుగు దినపత్రిక
# పీపుల్స్ మోటివేషన్
People's Motivation
మంగళవారం । ఏప్రిల్ । 23 । 2024
జనరల్ న్యూస్ 07

# నారాయణ విద్యార్థుల ప్రభంజనం





**కర్నూలు, ఏప్రిల్ 22 (పీపుల్స్ మోటివేషన్):-**

పదోతరగతి పరీక్ష ఫలితాల్లో నారాయణ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని ఏజీఎం రమేష్ కుమార్ తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఏజీఎం అధ్వర్యంలో స్టానిక వెంకటరమణ కాలని లోని నారాయణ పాఠశాల ఆవరణలో సోమవారం అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కో ఆర్డినేటర్ మాట్లాడుతూ కష్టాన్ని ఇష్టం తో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయని, అందుకు పది ఫలితాలు నిదర్శనమని అన్నారు. జిల్లావ్యాప్తంగా సి.కేదారేశ్వర(595) సి.అజయ్ కుమార్(595) మార్కులు, టీ హరిత(594), శ్లోక(594), ఎం.ఇందిరా ప్రియదర్శిని(594), ఎం.వైభవి ( 594), కె వి లోహిక (594) మార్కులు సాధించారు. అంతేకాకుండా 593 మార్కులు పైన ఇద్దరికి, 590 మార్కులు పైన 26మంది, 550 మార్కులు పైన 259మంది, 500 మార్కులు పైన 441మంది విద్యార్థులు రాణించడం గర్వకారణం అన్నారు. ముందుగా విద్యార్థుల తల్లిదండ్రులను కో ఆర్డినేటర్ పుష్పగుచ్చం అందించి అభినందించారు. ఉత్తమ ఫలితాలకు కారణమైన గురువులు శ్రమిస్తేని సాధ్యమైందని అన్నారు. కార్యక్రమంలో ఆర్ ఐ అన్వర్ భాష, కో ఆర్డినేటర్ భాగ్యలక్ష్మి శ్రీలక్ష్మి, శ్రీ హరి ప్రిన్సిపల్స్, ఉపాధ్యవులు పాల్గొన్నారు.

# చెల్లెలికి వాటా ఇవ్వాలి..అప్ప ఇవ్వడం ఏంటి

**వైఎస్ షర్మిల ఘాటు వ్యాఖ్యలు**

**కర్నూల్, ఏప్రిల్22(పీపుల్స్ మోటివేషన్) :**

తన సోదరుడు, ఏపీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దంపతులు ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డికి అప్పు ఇవ్వడం ఏపీలో హాట్ టాపిక్ అయింది. దీనిపై కాంగ్రెస్ కడప ఎంపీ అభ్యర్థి షర్మిల మాట్లాడుతూ.. జగన్ నాకు అప్పు ఇచ్చారు.. ఆ విషయం నేను అఫిడవిట్ లో చేర్చానని క్లారిటీ ఇచ్చారు. కర్నూల్ జిల్లాలో న్యాయ యాత్ర కొనసాగిస్తున్న వైఎస్ షర్మిల మాట్లాడుతూ.. 'సమాజంలో చెల్లెలికి ఏ అన్న అయినా వాట ఇవ్వాలి. అది ఆడబిడ్డ హక్కు.. ఆడబిడ్డకు ఇవ్వాల్సిన హక్కు అన్నకు ఉంది. ఇది సహజంగా అందరూ పాటిస్తారు. కానీ కొందరు వ్యక్తులు చెల్లెళ్ళకు ఇవ్వాల్సిన ఆస్తి వాటాను తమ వాటాగా భావిస్తారు. తామేదో చెల్లెళ్ళకు గిఫ్ట్ గా ఇస్తున్నామని బిల్డప్ ఇస్తారు. ఒక్క కొసరు ఇచ్చి అదికూడా అప్పు ఇచ్చినట్లు కొందరు చూపిస్తారు. ఈ విషయం కుటుంబానికి, దేవుడికి తెలుసు ' అని ఆస్తిలో వాటా ఇవ్వకపోవడం, అఫిడవిట్ లో పేర్కొన్న అప్పులపై సంచలన వ్యాఖ్యలు చేశారు. 'వివేకా పర్సనల్ లైఫ్ ను తప్పుగా చూపిస్తున్నారని, ఇది దారుణమన్నారు. సుదీర్ఘ రాజకీయ జీవితం ఉన్న నాయకుడు వివేకా. ఆయన సేవలు మీరు వాడుకున్నారు. అప్పుడు లేని పర్సనల్ లైఫ్ ఇప్పుడు గుర్తుకు వచ్చిందా అని వైసీపీ నేతల్ని షర్మిల ప్రశ్నించారు. ఎన్నికల్లో ప్రచారం కోసం వివేకా హత్య ను వాడుతున్నాం అనేది కరెక్ట్ కాదు' అన్నారు. నిందితులకు శిక్ష పడితే ఎవరూ రోడ్ల మీదకు



వచ్చే వాళ్ళం కాదు. సోదరి సునీత రోడ్ల మీదకు వచ్చి న్యాయం కోసం కొంగుచాపేది కాదు. చిన్నాన్న వివేకా హత్య కేసు నిందితులు, హత్య చేయించిన వాళ్ళు ఒకే దగ్గర ఉన్నారు అని సీబీఐ స్పష్టంగా చెప్పింది. గూగుల్ మ్యాప్స్ అన్ని అవినాష్ రెడ్డి ఇంట్లోనే చూపుతున్నాయి. ఫోన్ కాల్స్ రికార్డ్స్ ఉన్నాయి. హత్యకు సంబంధించి డబ్బు లావాదేవీలు జరిగాయి. అన్ని ఆధారాలు అఃవి దగ్గర ఉన్నాయి. సీబీఐ చెప్తేనే నాకు హత్య ఎవరు చేశారు అనే విషయం తెలిసింది. అవినాష్ రెడ్డి కాకుండా వేరే వాళ్ళు చేశారు అని సీబీఐ చెప్పలేదు. హత్య చేయించింది వాళ్ళే కాబట్టి అన్ని ఆధారాలు వాళ్ళే అని చెప్తున్నాయి. చిన్నాన్న వివేకా హత్యతో సునీత కుమిలిపోతోంది. ఇది ఆస్తుల కోసం కాదు.. పదవుల కోసం చేస్తున్న పోరాటం కాదని వైఎస్ షర్మిల అన్నారు. బాబాయ్ వివేకాను గొడ్డలితో దారుణంగా నరికి చంపి, హత్యను మభ్య పెట్టాలి అని చూస్తున్నారని తెగించి న్యాయం కోసం నిలబడ్డాం అన్నారు. రేపు మాకైనా, మా పిల్లలకు అయినా ఏమవుతుందో తెలియదు అంటూ షర్మిల సంచలన వ్యాఖ్యలు చేశారు. న్యాయం కోసం మొండిగా పోరాటం చేస్తున్నాం, నాకు చంద్రబాబు తో అవసరం లేదన్నారు. నేను వైఎస్ఆర్ బిడ్డను, వేరొకరి స్పీచ్ పట్టుకొని చదవాల్సిన అవసరం లేదన్నారు.

# ఏపీ టెన్త్ ఫలితాలు విడుదల


- **ఫలితాల్లో 86.69 శాతం ఉత్తీర్ణత నమోదు**
- **బాలికలు 89.17 శాతం ఉత్తీర్ణతతో బాలికల పైచేయి**
- **96.37 శాతంతో పార్వతీపురం మన్యం జిల్లా ప్రథమస్తానం**
- **62.47 శాతంతో చివరి స్థానంలో నిలిచిన కర్నూలు**

**విజయవాడ, మార్చి 31 (పీపుల్స్ మోటివేషన్):**

పదోతరగతి పరీక్షల ఫలితాలు విడుదలయ్యాయి. సోమవారం ఉదయం 11 గంటలకు విజయవాడలో ఎపి విద్యాశాఖ కమిషనర్ సురేష్ కుమార్ విడుదల చేశారు. ఫలితాలను వెబ్ సైట్లో చూడొచ్చు. ఏపీ పదో తరగతి ఫలితాల్లో 86.69 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఫలితాల్లో బాలికలు పైచేయి సాధించారు. ఈ సందర్భంగా ఉత్తీర్ణత వివరాలను విద్యా కమిషనర్ సురేష్ కుమార్ వివరించారు. బాలికలు 89.17 శాతం ఉత్తీర్ణత సాధించగా.. బాలురు 84.32 శాతం పాసయ్యారు. 2,803 పాఠశాలలు శతశాతం.. 17 స్కూళ్లలో సున్నా ఉత్తీర్ణత నమోదైంది. 96.37 శాతంతో పార్వతీపురం మన్యం జిల్లా అగ్రస్థానంలో నిలవగా.. 62.47 శాతంతో కర్నూలు చివరి స్థానం దక్కించుకుంది. ఏపీ రెసిడెన్షియల్, బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో 98.43 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ప్రైవేటు అన్ఎయిడెడ్ పాఠశాలల్లో 96.72 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఏపీ మోడల్ స్కూళ్లలో 92.88 శాతం, సాంఘిక సంక్షేమ పాఠశాలల్లో 94.56, ఆశ్రమ పాఠశాలల్లో 90.13 శాతం, కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో 88.96 శాతం, ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలల్లో 89.64 శాతం, జిల్లా పరిషత్ పాఠశాలల్లో 79.38 శాతం, ప్రైవేటు ఎయిడెడ్ పాఠశాలల్లో 80.01 శాతం, మున్సిపల్ హైస్కూళ్లలో 75.42 శాతం విద్యార్థులు, ప్రభుత్వ పాఠశాలల్లో 74.40 శాతం విద్యార్థులు పాసయ్యారు. ఫలితాల్లో 69.26 శాతం ఫస్ట్ క్లాస్‌లో ఉత్తీర్ణత సాధించారు. 11.87 శాతం సెకండ్ క్లాస్, 5.56 శాతం మంది థర్డ్ క్లాస్‌లో పాసయ్యారు. మే 24 నుంచి జూన్ 3 వరకు అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నారు. రేపటి నుంచి ఆన్‌లైన్‌లోనే రీవాల్యుయేషన్, రీకౌంటింగ్ దరఖాస్తులు స్వీకరించనున్నారు. 4 రోజుల్లో అధికారిక వెబ్‌సైట్ నుంచి మెమోలు డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం కల్పించనున్నారు. పదో తరగతి పరీక్షలను మార్చి 18 నుంచి 30 వరకు నిర్వహించిన సంగతి విదితమే. ఈ పరీక్షలకు దాదాపు 6.3 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. వారిలో 86.69 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. పరీక్షలకు దాదాపు 7 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో రెగ్యులర్ విద్యార్థులు 6.16 లక్షలు, గతేడాది ఫెయిలై రీ ఎన్‌రోల్ అయిన విద్యార్థులు లక్షకుపైగా ఉన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 3743 పరీక్షా కేంద్రాల్లో పదోతరగతి పరీక్షలు నిర్వహించారు. ఇకపోతే రెసిడెన్షియల్ 98.43 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఏపీ బీసీ వెల్ఫేర్ స్కూళ్లలో 98. 40 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఏపీ మోడల్ స్కూళ్లలో 92.88 శాతం ఉత్తీర్ణత నమోదైంది. సోషల్ వెల్ఫేర్ 98.45 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఆశ్రమ స్కూళ్లు 90.10 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్లు 89.46 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఏప్రిల్ 20తో మూల్యాంకనం పూర్తయింది. పదోతరగతి పబ్లిక్ పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులకు మే 24 నుంచి జూన్ 3 వరకు సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నారు.




# ఘనంగా కామ్రేడ్ లెనిన్ జయంతి వేడుకలు




**నందికొట్కూరు, ఏప్రిల్ 22 (పీపుల్స్ మోటివేషన్):-**

నందికొట్కూరు పట్టణంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం కామ్రేడ్ లెనిన్ 154 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఉమ్మడి జిల్లా కార్యదర్శి వై. నరసింహులు మాట్లాడతూ శ్రామిక వర్గాల అభ్యున్నతికి ఆయన ఎంతగానో కృషి చేశారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ డివిజన్ కార్యదర్శి కె.అరుణ్ కుమార్, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గోపాల్, జిల్లా ఉపాధ్యక్షులు ప్రేమ రాజు, ఎల్లా నాయుడు పుల్లన్న శివ తదితరులు పాల్గొన్నారు.

# పది పరీక్షల ఫలితాల్లో భాష్యం విద్యార్థుల హవా



**కర్నూలు, ఏప్రిల్ 22 (పీపుల్స్ మోటివేషన్):-**

పదవ తరగతి పరీక్షా ఫలితాలలో యన్.ఆర్.పేట భాష్యం హైస్కూల్ విజయకేతనం ఎగురవేసింది. పదవ తరగతిలో 589 మార్కులతో ప్రభంజనం సృష్టించింది. వర్షిణి (589), కె.ఆర్తి క్రిష్ణ (586), వర్షిణి (585), ఎస్. మనోజ్ఞ (581), వి.మాధవి(579), షేక్ అబ్దుల్ ఫయాజ్ (577), బి.సౌజన్య(577), ఎమ్.నిహార్ రెడ్డి (576), బి.యన్. సాయి జశ్వంత్ (572), ఆర్.డి.సాయి శివాణి (572) తదితర విద్యార్థులు టాప్ మార్కులతో విజయదుంధుభి మ్రోగించారు. భాష్యం విద్యాసంస్థల అధినేత అయినటువంటి భాష్యం రామకృష్ణ విద్యార్థులను అభినందించారు. వీరితో పాటు విద్యాసంస్థల డైరెక్టర్ హనుమంతరావు కూడా అభినందించారు. రాయలసీమ జోన్ సీఈవో అయినటువంటి అనిల్ కుమార్ కూడా విద్యార్థులకు పుష్పగుచ్చాలు ఇచ్చి అభినందించారు. ప్రిన్సిపల్ అయినటువంటి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ...విద్యార్థులకు సహకరించినటువంటి ఉపాధ్యాయులకు, మరియు విద్యార్థుల తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు.

# అకాల వర్షాలతో పంటలకు నష్టం

- **త్వరలోనే పరిహారం చెల్లిస్తామన్న మంత్రి తుమ్మల**


**హైదరాబాద్, మార్చి 31 (పీపుల్స్ మోటివేషన్):**

రాష్ట్రవ్యాప్తంగా గడిచిన రెండు రోజుల్లో కురిసిన అకాల వర్షాలతో 3,120 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నట్లు రాష్ట్ర వ్యవసాయశాఖ ప్రాథమికంగా అంచనా వేసింది. ఈమేరకు ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. వర్షాలతో జరిగిన పంట నష్టంపై అధికారులు సర్వే చేస్తున్నారని, నివేదికలు అందిన వెంటనే నష్టపరిహారం పంపిణీ చేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రైతుల వారీగా సర్వే చేసి తక్షణమే నివేదిక ఇవ్వాలని ఆదేశించినట్లు తెలిపారు. గత మార్చి నెలలో కురిసిన వడగండ్ల వానలతో జరిగిన పంట నష్టంపై సర్వే పూర్తయిందని, రైతులకు నష్టపరిహారం పంపిణీ చేయటానికి ఎన్నికల సంఘం అనుమతి కోరినట్లు తెలిపారు. ఇంతవరకు అనుమతి రాలేదని, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని... మరోమారు కేంద్ర ఎన్నికల సంఘానికి విజ్ఞప్తి చేస్తామని ఒక ప్రకటనలో తెలిపారు కాగా వానాకాలం సీజన్‌కు సరఫరాచేసే పచ్చిరొట్ట విత్తనాల టెండర్ల నిర్వహణకు అనుమతి ఇచ్చినందుకు ఎన్నికల సంఘానికి తుమ్మల కృతజ్ఞతలు తెలిపారు. నారాయణపేట, నాగర్‌కర్నూల్, కామారెడ్డి, నిజామాబాద్, యాదాద్రి భువనగిరి, సిద్దిపేట జిల్లాల్లో 2,200 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు వ్యవసాయశాఖ అధికారులు తమ నివేదికలో పేర్కొన్నారు. వరి, మొక్కజొన్నతోపాటు ఉద్యాన పంటలు కూడా దెబ్బతిన్నట్లు తెలిపారు. రంగారెడ్డి, నిర్మల్, జనగామ జిల్లాల్లో కురిసిన అకాల వర్షాలకు 920 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నట్లు మరో నివేదికలో పేర్కొన్నారు. అంటే రెండు రోజుల్లో కలిపి 3,120 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు అధికారులు ప్రభుత్వానికి సమాచారం ఇచ్చారు. మెదక్, పెద్దపల్లి, వనపర్తి, జగిత్యాల, వికారాబాద్, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, ములుగు, మహబూబాబాద్.. తదితర జిల్లాల్లో కూడా అకాల వర్షాలతో పంటనష్టం జరిగింది. ఈ వివరాలను కూడా వ్యవసాయశాఖ అధికారులు సేకరిస్తున్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

## రజనీ చిత్రం ఫస్ట్ లుక్‌పై భారీ స్పందన

సూపర్‌స్టార్ రజనీకాంత్ సెన్సేషనల్ డైరెక్టర్ లోకేష్ కనకరాజ్ కాంబినేషన్‌లో ఒక చిత్రం తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. రజనీ 171 వ సినిమాగా రూపొందుతున్న ఈ చిత్రాన్ని సన్ పిక్చర్స్ బ్యానరుపై నిర్మాత కళానిధి మారన్ భారీ బడ్జెట్‌తో ఈ సినిమాను తెరకెక్కించనున్నారు. ఇప్పటికే ఈ చిత్ర ఫస్ట్‌లుక్‌ను నిర్మాణ సంస్థ విడుదల చేయగా, రజనీకాంత్ అభిమానులతో పాటు ప్రేక్షకుల నుంచి విశేష స్పందనను రాబట్టుకుంది. సినిమా టైటిల్‌ను విడుదల చేయనున్నట్లు లోకేశ్ తన సోషల్ మీడియాలో తెలపడంతో నెట్టింట ఇప్పుడు ఈ వార్త బాగా హల్‌చల్ అవుతోంది. తాజాగా ఈ చిత్రంలో కింగ్ నాగార్జున కీలక పాత్రలో నటించబోతున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో రెండు రోజుల క్రితం లోకేశ్ కనగరాజ్ హైదరాబాద్‌కు వచ్చి నాగార్జునకు స్టోరీ చెప్పడం, అది నచ్చి ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సామాజిక మాధ్యమాల్లో న్యూస్ చక్కర్లు కొడుతోంది. దీంతో మునుపెన్నడు చూడని మల్టీస్టారర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కించనున్నట్లు సమాచారం. ఇప్పటికే రానా, దల్కర్ సల్మాన్ ఇందులో కనిపించబోతున్నట్లు తెలుస్తుండగా ఇటీవలే సీనియర్ నటి శోభన, శృతిహసన్ కూడా ఈ చిత్రంలో భాగమవుతునట్లు వార్తలు వినిపిస్తుండడంతో ఈ సినిమాపై రోజురోజుకు అంచనాలు మరింతగా పెరుగుతున్నాయి. కాగా నాగార్జున తాజాగా ధనుష్ హీరోగా రూపొందుతున్న కుబేరా సినిమాలోనూ కీలక పాత్ర పోషిస్తున్న సంగతి తెలిసిందే. అయితే.. ఈ చిత్రం టైమ్ ట్రావెల్ కథ అని కొందరు, లోకేశ్ సినిమాటిక్ యూనివర్స్ చిత్రాలలోని రోలెక్స్‌కు రిలేటెడ్‌గా ఈ సినిమా ఉండబోతుందనే వార్తలు సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతున్నాయి. ఈ సినిమాకు తంగమ్ అనే పేర్క ÷నైల్ చేసినట్లు తెలుస్తోండగా జూన్‌లో ఈ సినిమా సెట్స్ పైకి వెళ్లి ఈ ఏడాది చివరకు సినిమాను విడుదల చేసేందుకు మేకర్స్ ఎ÷-టాన్ చేస్తున్నారు. అన్బరివు స్టంట్స్, అనిరుధ్ రవిచంద్రన్ సంగీతం అందిస్తున్నారు. దీని తర్వాత 'ఖైదీ 2' మొదలు పెట్టనున్నట్లు గతంలో ఓ ఇంటర్వ్యూలో లోకేష్ తెలిపాడు. రజనీకాంత్ నటించిన తాజా చిత్రం ఈ వేసవిలో విడుదల కానుంది.



## రామ్‌చరణ్‌తో స్క్రీన్ షేర్ చేసుకోవాలని ఉంది

బాలీవుడ్ నటి, మాజీ ప్రపంచ సుందరి మానుషి చిల్లర్

ఆపరేషన్ వాలెంటైన్'తో తెలుగువారికి పరిచయమైన బాలీవుడ్ నటి, మాజీ ప్రపంచ సుందరి మానుషి చిల్లర్. ప్రస్తుతం బాలీవుడ్‌లో వరుస ప్రాజెక్టులు చేస్తున్న ఆమె .. రామ్‌చరణ్‌ను తాను ఎంతగానో అభిమానిస్తున్నట్లు చెప్పారు. 'చరణ్ అంటే నాకెంతో ఇష్టం. డ్యాన్స్ అద్భుతంగా ఉంటుంది. ఎప్పటి నుంచో ఆయనతో స్క్రీన్ షేర్ చేసుకోవాలని అనుకుంటున్నా. నా తదుపరి తెలుగు సినిమా ఆయనతోనే ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. 'బడే మియా ఛోటే మియా' కోసం వయసులో తనకంటే 30 ఏళ్లు పెద్దవాడైన అక్షయ్ కుమార్‌తో స్క్రీన్ షేర్ చేసుకోవడంపై ఆమె స్పందించారు. 'ఈ విషయంపై ప్రతి ఒక్కరికీ విభిన్న అభిప్రాయాలు ఉన్నాయి. వయసులో పెద్దవారైన పలువురు స్టార్ హీరోలతో కలిసి నటించడానికి నాకు ఎలాంటి ఇబ్బంది లేదు. ఎందుకంటే, స్టార్స్‌తో స్క్రీన్ షేర్ చేసుకున్నప్పుడు ఎక్కువ మంది ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించవచ్చు. అక్షయ్ కుమార్ సూపర్ స్టార్. ఆయనతో వర్క్ చేయడాన్ని నేనెంతగానో ఎంజాయ్ చేశా. ఎంతోమంది ఆయనతో స్క్రీన్ షేర్ చేసుకోవాలనుకుంటారు. కొంతమందికి మాత్రమే ఆ అవకాశం లభిస్తుంది. తమ చిత్రాల్లోకి నటీనటులుగా ఎవరిని తీసుకోవాలనేది పూర్తిగా దర్శకుల నిర్ణయం. కాబట్టి దాని గురించి నేను పెద్దగా మాట్లాడాలనుకోవడం లేదు. అగ్ర నటులతోనే కాకుండా యువ హీరోల చిత్రాల్లోనూ నటించాలనుకుంటున్నా' అని ఆమె తెలిపారు. 2017లో మిస్ వరల్డ్ కిరీటాన్ని గెలుచుకున్నారు మానుషి చిల్లర్. అక్షయ్ కుమార్ ప్రధాన పాత్రలో నటించిన 'సామ్రాట్ పృథ్వీరాజ్'తో ఆమె తెరంగేట్రం చేశారు. 'ది గ్రేట్ ఇండియన్ ఫ్యామిలీ', 'ఆపరేషన్ వాలెంటైన్' చిత్రాల్లో నటించారు. సందీప్ రెడ్డి వంగా తెరకెక్కించిన 'కబీర్ సింగ్'లో హీరోయిన్‌గా తొలుత తనకే అవకాశం వచ్చిందని.. కొన్ని అనివార్య కారణాల వల్ల ఆ ప్రాజెక్ట్ వదులుకున్నట్లు తెలిపారు.



## రావు రమేశ్ ప్రధాన పాత్రలో మరో సినిమా

తమిళ, మలయాళ, హిందీ క్యారెక్టర్ నటులు తెలుగు పరిశ్రమను ఏలుతున్న ఈ సమయంలో తెలుగు నటులు తమ ప్రాతినిధ్యాన్ని నిలబెట్టుకోవాలంటే ఎంతో కష్టపడాలి, వైవిధ్యం చూపించాలి. అలా నిలబెట్టుకున్న నటుల్లో రావు రమేష్ ని ప్రధమంగా చెప్పుకోవచ్చు. ఎంతమంది ఎన్నివిధాలుగా పోటీగా వున్నా, రావు రమేష్ తనదైన శైలిలో, తనదైన మాటలు, హావభావాలతో తెలుగు ప్రేక్షకులని రంజింపచేస్తూ, తనకుంటూ ఒక సుస్థిర స్థానాన్ని ఏర్పరచుకున్నారు. అటువంటి రావు రమేష్ చిన్న పాత్రల దగ్గర నుండి, ప్రతినాయకుడిగా, క్యారెక్టర్ నటుడిగా తెలుగు ప్రేక్షకులకి ఎంతో వినోదం పంచారు, ప్రేక్షకులకి ఎంతో దగ్గరయ్యారు. అయితే ఇప్పుడు దర్శక నిర్మాతలు రావు రమేష్ ని దృష్టిలో పెట్టుకొని కథలు రాసుకుంటూ అతన్ని ప్రధాన పాత్రలో చూపించి ప్రేక్షకులకి నూటికి నూరు శాతం వినోదాన్ని అందించటానికి ప్రయత్నాలు చేస్తున్నారు. అందులో మొదటి ప్రయత్నంగా 'మారుతీ నగర్ సుబ్రహ్మణ్యం' సినిమా పూర్తయింది, విడుదలకి సిద్ధంగా వుంది. ఇందులో రావు రమేష్ ప్రధాన పాత్ర పోషిస్తే, లక్ష్మణ్ కార్య దర్శకత్వం వహించారు. ఆ సినిమా తరువాత దర్శకుడు మారుతి టీమ్ ప్రోడక్ట్ మరియు వానరా సెల్యూలాయిడ్ సంయుక్త నిర్మాణంలో రావు రమేష్ ప్రధాన పాత్రలో ఇంకొక సినిమా ఈరోజు ప్రారంభం అయింది. అంకిత్ కొయ్య, విశాఖ ధిమన్ ఇందులో జంటగా నటిస్తుండగా, బాల సుబ్రహ్మణ్యమ్ దర్శకుడు, ఎ విజయ్ పాల్ రెడ్డి నిర్మాత. ఈ సినిమా పేరు 'బ్యూటీ' అని పెట్టారు. ఈ చిత్ర పూజా కార్యక్రమాలు హైదరాబాద్ లోని ఫిలింనగర్ దైవ సన్నిధానంలో ఈరోజు జరిగాయి. దర్శకుడు మారుతి క్లాప్ కొట్టగా, మరో దర్శకుడు బుచ్చిబాబు కెమెరా స్విచ్ ఆన్ చేశారు. ఈ కార్యక్రమంలో దర్శకులు వీరశంకర్, సుబ్బు మంగాదేవి, డార్లింగ్ స్వామి తదితరులు పాల్గొన్నారు. ఇది ఒక ప్రేమ, కుటుంబ భావోద్వేగాల నేపథ్యంలో తెరకెక్కబోతున్న చిత్రం అని చిత్ర నిర్వాహకులు చెపుతున్నారు. మే 2వ తేదీ నుండి చిత్రీకరణ ప్రారంభం అవుతుందని తెలిపారు. ఈ సినిమాకి విజయ్ బుల్గానిన్ సంగీతం, సిద్ధం మనోహర్ ఛాయాగ్రహణం అందిస్తున్నారు. రావు రమేష్ ప్రధాన పాత్రలో ఇంకో సినిమా కూడా రేపు ప్రారంభం కానుంది. సందీప్ కిషన్ కథానాయకుడు, నక్కిన త్రినాథ రావు, దర్శకుడు. రాజేష్ దండా నిర్మాత, ఏకే ఎంటర్ టైనమెంట్స్ అధినేత అనిల్ సుంకర ఈ సినిమాలో భాగస్వామ్యం.



## శరవేగంగా విశ్వంభర షూటింగ్

### సంక్రాంతికి విడుదల చేసేలా ప్లాన్

చిరంజీవి కథానాయకుడిగా వశిష్ఠ దర్శకత్వంలో రూపొందుతున్న సోషియో ఫాంటసీ మూవీ 'విశ్వంభర' శరవేగంగా చిత్రీకరణ జరుగుతోన్న ఈ చిత్రానికి సంబంధించిన ఓ వార్త ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతోంది. 'భారీ సెట్‌లో యాక్షన్ ఎపిసోడ్ షూటింగ్ పూర్తయింది. 26 రోజుల పాటు జరిగిన ఈ షెడ్యూల్‌లో ఇంటర్వెల్ ఫైటింగ్ సీన్స్‌ను చిత్రీకరించారు. ఇందుకోసం 54 అడుగుల హనుమాన్ విగ్రహాన్ని రూపొందించారు. ఈ సన్నివేశం సినిమాకే అదనపు ఆకర్షణ కానుంది. యాక్షన్ కొరియోగ్రాఫర్లు రామ్ లక్ష్మణ్ పర్యవేక్షణలో దీన్ని చిత్రీకరించారు. హైలెవెల్ వీఎఫ్‌ఎక్స్‌లతో ఫాంటసీ ప్రపంచాన్ని సృష్టించారు' అని సినీ వర్గాల వెల్లడించాయి. ఇటీవల హనుమాన్ విగ్రహం వద్ద చిరు దిగిన ఫొటోలు కూడా సోషల్ మీడియాలో వైరలైన సంగతి తెలిసిందే. ఇది సినిమాలో ఎలా ఉంటుందా అని అభిమానులు ఎదురుచూస్తున్నారు. సోషియో ఫాంటసీ అడ్వెంచర్ థ్రిల్లర్‌గా ముస్తాబవుతున్న 'విశ్వంభర' వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా జనవరి 10న విడుదల కానుంది. 18 ఏళ్ల తర్వాత చిరు-త్రిష ఈ సినిమా కోసం కలిసి నటిస్తుండడంతో దానిపై అభిమానుల్లో అంచనాలు ఏర్పడ్డాయి. విజువల్ ఎఫెక్ట్స్‌కి ప్రాధాన్యమిస్తూ రూపొందిస్తున్న ఈ చిత్రానికి కీరవాణి సంగీతం అందిస్తున్నారు. దాదాపు రూ.200 కోట్ల భారీ బ్జడెట్‌తో దీన్ని తీర్చిదిద్దుతున్నట్లు టాక్. చిరంజీవి కెరీర్‌లోనే అత్యధిక బ్జడెట్‌తో రూపొందుతున్న సినిమాగా ఇది నిలవనుంది. ఇక దీనిలో త్రిష ద్విపాత్రాభినయం చేస్తున్నట్లు టాక్. ఆమెతో పాటు సురభి, ఇషాచావ్లా తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com